వాస్తవాలు పలుకు DD9 వార్త
TGTEL/27/A2735
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ | సంపుటి: 06 | సంచిక: 136 | 27-09-2026 | ఆదివారం | పేజీలు: 10 | వెల: 3/-

## తెలంగాణలో పూరిగుడిసె లేని నవ సమాజమే లక్ష్యం



- ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు లక్ష్యం: పొంగులేటి
- ప్రతి గుడిసెను పక్కా ఇల్లుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి
- ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో పేదలకే తొలి ప్రాధాన్యత
- పైరవీలకు తావులేకుండా ఇళ్ల మంజూరు
- గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యత



## సజ్జనార్.. తీన్మార్

- నిమజ్జనం తర్వాత పోలీసులతో కలిసి డ్యాన్స్
- గణేశ్ నిమజ్జన మహోత్సవం ప్రశాంతంగా ముగిసింది
- సెక్రటేరియట్ వద్ద పోలీసుల సంబరాలు
- డీజే పాటలకు పోలీసుల ఉత్సాహభరిత నృత్యాలు
- సిబ్బందితో కలిసి డాన్స్ చేసిన సీపీ సజ్జనార్

2




## సర్ నోటీసులు..
## వ్యక్తిగత హాజరు అక్కర్లేదు

- అత్యవసర సందర్భాల్లో మాత్రమే వ్యక్తిగత హాజరు
- నోటీసులకు ఆన్‌లైన్ లేదా ఇతర మార్గాల్లో స్పందించే అవకాశం
- ఫారం-6తో జత చేసిన డిక్లరేషన్‌ను సమర్థించిన ఈసీ
- సుప్రీంకోర్టు తీర్పును ప్రస్తావించిన ఎన్నికల సంఘం
- ఈసీ సమావేశానికి సీఈసీ జ్ఞానేశ్ కుమార్ అధ్యక్షత
- కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి హాజరు
- సర్ పై భిన్నాభిప్రాయాల నేపథ్యంలో కీలక సమావేశం
- డిప్యుటేషన్ అధికారి వ్యవహారంపై కేంద్ర క్యాబినెట్ కార్యదర్శికి లేఖ
- లేఖ ఈసీ లేదా ఐటీ విభాగం విధానపరమైన అంశం కాదన్న స్పష్టత
- సర్ ప్రక్రియపై ఈసీ నుంచి వరుస కీలక నిర్ణయాలు

**హైదరాబాద్, (డీడీ9 వార్త):**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియలో నోటీసులు అందుకున్న ఓటర్లు అత్యవసర పరిస్థితులు మినహా వ్యక్తిగత విచారణకు హాజరు కావాల్సిన అవసరం లేదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. నోటీసులకు సంబంధించి ఓటర్లు అవసరమైన వివరాలు, పత్రాలను సమర్పిస్తే సరిపోతుందని తెలిపింది. సర్ పై దేశవ్యాప్తంగా చర్చ, భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈసీ తాజా ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.
సీఈసీ జ్ఞానేశ్ కుమార్ అధ్యక్షతన శనివారం ఢిల్లీలో ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహించింది. ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి సమావేశానికి మిగతా 2లో..

## మన్మోహన్‌కు భారతరత్న
# ఇవ్వాలి

- మౌనమే భాషగా అద్భుత పరిపాలన అందించారు
- మన్మోహన్ గొప్ప రాజనీతిజ్ఞుడన్న సీఎం
- గచ్చిబౌలి విప్రో సర్కిల్‌లో విగ్రహావిష్కరణ
- మన్మోహన్ సేవలను కొనియాడిన రేవంత్
- భారతరత్న ఇవ్వకపోవడం శోచనీయమని వ్యాఖ్య
- ప్రధాని మోదీకి రేవంత్ విజ్ఞప్తి
- పీవీ-మన్మోహన్ ఆలోచనలతో ఆర్థిక సంస్కరణలు
- వారి నిర్ణయాలతోనే ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లు
- అన్ని తరాలకు మన్మోహన్ జీవితం స్ఫూర్తి
- కార్యక్రమంలో జస్టిస్ ఎన్వీ రమణ, మంత్రులు




**హైదరాబాద్, (డీడీ9 వార్త):**
మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మౌనమే భాషగా చేసుకుని అద్భుతమైన పరిపాలన అందించిన గొప్ప రాజనీతిజ్ఞుడని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని విప్రో సర్కిల్‌లో ఏర్పాటు చేసిన మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. మన్మోహన్ సింగ్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు.
**భారతరత్న ఇవ్వాలి**
దేశం రాజకీయ సంక్షోభంలో ఉన్న సమయంలో మిగతా 2లో..



## తెలంగాణ ఆత్మగౌరవ ధిక్కార స్వరం చాకలి ఐలమ్మ..

- ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం
- భూస్వామ్య అణచివేతకు ధైర్యంగా ఎదురొడ్డి పోరాటం
- రైతాంగం, సబ్బండ కులాల హక్కుల కోసం ఐలమ్మ పోరాటం
- ఐలమ్మ స్ఫూర్తితోనే మలిదశ తెలంగాణ ఉద్యమం: కేసీఆర్
- ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించిన బీఆర్ఎస్ ప్రభుత్వం
- మహిళలు, రైతులు, సబ్బండ వర్గాల కోసం పథకాలు అమలు చేశాం
- కులవృత్తులకు జీవం పోసి ఆత్మగౌరవాన్ని పెంచాం
- ఐలమ్మ ఆశయాలే పరిపాలనకు మార్గదర్శకం కావాలి
- ప్రజా సంక్షేమమే ఐలమ్మకు నిజమైన నివాళి: కేసీఆర్

**హైదరాబాద్, (డీడీ9 వార్త):**
తెలంగాణ ఆత్మగౌరవ ధిక్కార స్వరం.. తెలంగాణ సోయికి నిలువెత్తు నిదర్శనం చాకలి ఐలమ్మ అని మాజీ మంత్రి కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతాంగం, సబ్బండ కులాల అభ్యున్నతే లక్ష్యంగా పరిపాలన సాగించడం ద్వారా మాత్రమే, ఐలమ్మకి నిజమైన నివాళి అర్పించినవాళ్ళమౌతామని తెలిపారు. నేడు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె త్యాగాలను స్మరించుకుంటూ మాజీ సీఎం పత్రికా ప్రకటన విడుదల చేశారు. నాటి రాచరిక పాలనలో తెలంగాణ రైతాంగ న్యాయమైన హక్కుల కోసం ధిక్కార స్వరం మిగతా 2లో..

## నవంబర్‌లో కాళేశ్వరం పనులు పూర్తి

- రెండో వారంలో పునరుద్ధరణ చేపడతాం
- 2027 వానాకాలానికి ముందే పనులు పూర్తి
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ప్రత్యేక దృష్టి
- అక్టోబర్ 5న సీడబ్ల్యూసీ కమిటీకి డిజైన్లు
- సాంకేతిక అనుమతుల తర్వాత పనులు ప్రారంభం
- భద్రత, నాణ్యత విషయంలో రాజీ లేదు
- జాతీయ సాంకేతిక సంస్థల సూచనలతో పనులు
- మూడు బ్యారేజీల భద్రత పటిష్ఠం
- పూర్తి సామర్థ్యాన్ని పునరుద్ధరించేలా చర్యలు
- ఎన్‌డీఎస్ఏ, నిపుణుల కమిటీ అభ్యంతరాల పరిశీలన



2

**హైదరాబాద్, (డీడీ9 వార్త):**
కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులను నవంబర్ రెండో వారంలో ప్రారంభించనున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. 2027 వానాకాలానికి ముందే మిగతా 2లో..

## ఖైరతాబాద్ బరిలో తెలంగాణ రక్షణ సేన

- పోటీ చేస్తామని కవిత ప్రకటన
- తెలంగాణ రక్షణ సేన తరపున అభ్యర్థిని నిలబెడతామని వెల్లడి
- దానం నాగేందర్ తీరుపై పరోక్ష విమర్శలు
- ఫిరాయింపు రాజకీయాలు సమర్థనీయం కాదన్న కవిత
- ఓటర్ల జాబితా సవరణపై తీవ్ర ఆరోపణలు



**హైదరాబాద్, (డీడీ9 వార్త):**
ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికలో తెలంగాణ రక్షణ సేన పోటీ చేయనుందని ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. పార్టీ తరపున అధికారికంగా అభ్యర్థిని బరిలోకి దించనున్నట్లు స్పష్టం చేశారు. దానం నాగేందర్ అనర్హతతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ కావడంతో ఉప ఎన్నికకు రంగం సిద్ధమవుతున్న నేపథ్యంలో కవిత ప్రకటన వెలువడింది. దానం నాగేందర్ అనర్హతపై సుప్రీంకోర్టులోనూ ఆయనకు మిగతా 2లో..




## 22-A ఆస్తుల రిజిస్ట్రేషన్లకు గ్రీన్ సిగ్నల్..

- 22-A భూముల రిజిస్ట్రేషన్లకు కొత్త షరతులు
- లేఅవుట్, బిల్డింగ్ అనుమతులు ఉంటేనే రిజిస్ట్రేషన్
- HMDA, GHMC సహా స్థానిక సంస్థల అనుమతులు తప్పనిసరి
- లింక్ డాక్యుమెంట్లపై ప్రభుత్వం కీలక నిబంధనలు
- కోర్టు కేసులున్న ఆస్తులపై తుది తీర్పే కీలకం
- వివాదాస్పద ఆస్తులపై అధికారుల క్షుణ్ణ పరిశీలన
- 22-A సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయి కమిటీలు
- కలెక్టర్ నేతృత్వంలో కమిటీ.. పలువురు అధికారులు సభ్యులు
- సందేహాలు, అభ్యంతరాలను కమిటీకి రిఫర్ చేయాలని ఆదేశం

**హైదరాబాద్, (డీడీ9 వార్త):**
తెలంగాణలోని 22A పరిధిలోని ప్రభుత్వ భూముల్లో ఉన్న ఓపెన్ ప్లాట్లు, ఇళ్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం పలు కఠిన షరతులతో అనుమతిని ఇచ్చింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ 2026 సెప్టెంబర్ 24న ఒక ముఖ్యమైన మెమోను జారీ చేసింది. కొత్త నిబంధనల ప్రకారం, సదరు ఆస్తికి చెల్లుబాటు అయ్యే లేఅవుట్, బిల్డింగ్ లేదా అపార్ట్‌మెంట్ అనుమతులు ఉంటేనే రిజిస్ట్రేషన్ చేయడానికి అవకాశం కల్పిస్తారు. ఇందులో HMDA, GHMC, CMC, MMC, DTCP లేదా సంబంధిత స్థానిక సంస్థల ఆమోదపత్రాలు తప్పనిసరి. అలాగే అనుమతి పొందిన తర్వాత నమోదైన చెల్లుబాటు అయ్యే, స్పష్టమైన లింక్ డాక్యుమెంట్లను బాధ్యులు తప్పనిసరిగా మిగతా 2లో..

## కేసీఆర్.. జనం గుండెల్లో
# ఉన్నారు

- పాలిచ్చే బర్రెను పక్కన పెట్టి దున్నపోతును తెచ్చుకున్నారు
- కేసీఆర్ బయటకు రాకపోయినా ఆదరణ తగ్గలేదు
- మూడేళ్లుగా ప్రజల్లోనే కేసీఆర్ ప్రభావం
- ప్రతి ఒక్కరూ కేసీఆర్‌ను తలుచుకుంటున్నారు
- కేసీఆర్ ప్రజల గుండెల్లో భద్రంగా ఉన్నారు
- రైతుభరోసాను ప్రభుత్వం ఎగ్గొట్టిందని ఆరోపణ
- తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో వ్యాఖ్యలు

**హైదరాబాద్, (డీడీ9 వార్త):**
బర్రెను పక్కన పెట్టి.. ప్రజలు తన్నే దున్నపోతును తెచ్చుకున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మూడేళ్లుగా బయటకు రాకపోయినా ఆయనకు ప్రజల్లో ఆదరణ తగ్గలేదన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.
పనిచేస్తున్న ప్రభుత్వానికి కాళ్లల్లో కట్టెలు పెట్టొద్దనే ఉద్దేశంతోనే కేసీఆర్ బయటకు రావడం లేదని కేటీఆర్ తెలిపారు. తాను బయటికి కనిపించకపోయినా కేసీఆర్ ప్రజల గుండెల్లో భద్రంగా ఉన్నారని అన్నారు. మూడేళ్లుగా కేసీఆర్ ప్రజల్లోకి రాకపోయినా ఆయనపై ఆదరణ ఏమాత్రం తగ్గలేదని పేర్కొన్నారు.
ప్రతి మహిళ, ప్రతి ఆడబిడ్డ ఇవాళ కేసీఆర్‌ను తలచుకుంటోందని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా



# నవంబర్‌లో కాళేశ్వరం పనులు పూర్తి

**మొదటిపేజీ తరువాయి**

మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. నీటిపారుదల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు సంబంధించిన అంశాలపై మంత్రి చర్చించారు.

అక్టోబర్ 5న సీడబ్ల్యూసీ సాంకేతిక పర్యవేక్షణ కమిటీకి పునరుద్ధరణ పనులకు సంబంధించిన డిజైన్లను సమర్పించనున్నట్లు ఉత్తమ్ తెలిపారు. సాంకేతిక అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. పునరుద్ధరణలో భద్రత, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని స్పష్టం చేశారు.

జాతీయ స్థాయి సాంకేతిక సంస్థల సూచనల మేరకే పునరుద్ధరణ పనులు చేపడతామని మంత్రి తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల భద్రతను మరింత పటిష్ఠం చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మూడు బ్యారేజీలను వాటి పూర్తి సామర్థ్యంతో పనిచేసే స్థాయికి తీసుకురావడమే లక్ష్యమని వెల్లడించారు.

కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు సంబంధించి జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ), నిపుణుల కమిటీలు వ్యక్తం చేసిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్నామని ఉత్తమ్ తెలిపారు. ఆయా సాంకేతిక సూచనలు, భద్రతా అంశాలను పునరుద్ధరణ ప్రణాళికలో భాగంగా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.

సాంకేతిక ప్రక్రియ పూర్తయిన అనంతరం నవంబర్ రెండో వారంలో పనులు ప్రారంభించి, నిర్ణీత గడువులోగా వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. బ్యారేజీల భద్రత, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ పనులను చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు.

# మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలి

**మొదటిపేజీ తరువాయి**



మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టారని రేవంత్‌రెడ్డి అన్నారు. భూసేకరణ చట్టంలో నిర్వాసితుల హక్కులను పరిరక్షించేలా ఆయన ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. అలాంటి గొప్ప నేతకు భారతరత్న ఇవ్వకపోవడం శోచనీయమని వ్యాఖ్యానించారు. మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇచ్చేందుకు కేంద్రానికి ఉన్న అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు.

**పార్టీలకు అతీతంగా గౌరవించాలి**

పార్టీలకు అతీతంగా మేధావులను గౌరవించినప్పుడే మనకు విజ్ఞత ఉన్నట్లవుతుందని సీఎం అన్నారు. మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పారు. ఆయన జీవితం జనరేషన్ జెడ్ సహా అన్ని తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

**పీవీ-మన్మోహన్ ఆలోచనల ఫలితం**

మన్మోహన్ సింగ్, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఆలోచనల ఫలితంగానే దేశంలో సరళీకృత ఆర్థిక విధానాలు అమల్లోకి వచ్చాయని రేవంత్‌రెడ్డి అన్నారు. వారిద్దరూ కలిసి తీసుకున్న నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి అభివృద్ధి కూడా ఆర్థిక సంస్కరణల ప్రభావాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు.

**విగ్రహావిష్కరణ**

హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని గచ్చిబౌలి విప్రో సర్కిల్‌లో మన్మోహన్ సింగ్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయన జయంతి సందర్భంగా సెప్టెంబర్ 26న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణతో పాటు రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సజ్జనార్.. తీన్మార్

- **నిమజ్జనం తర్వాత పోలీసులతో కలిసి డ్యాన్స్**
- **గణేశ్ నిమజ్జన మహోత్సవం ప్రశాంతంగా ముగిసింది**
- **సెక్రటేరియట్ వద్ద పోలీసుల సంబరాలు**
- **డీజే పాటలకు పోలీసుల ఉత్సాహభరిత నృత్యాలు**
- **సిబ్బందితో కలిసి డాన్స్ చేసిన సీపీ సజ్జనార్**
- **సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియోలు**

**హైదరాబాద్, (డీడీ9 వార్త):**

హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జన మహోత్సవం ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు సంబరాలు చేసుకున్నారు. నగరంలోని సెక్రటేరియట్ వద్ద డీజే పాటలకు పోలీసు సిబ్బంది ఉత్సాహంగా డాన్స్ చేశారు. ఈ వేడుకల్లో హైదరాబాద్ సీపీ సజ్జనార్ కూడా పోలీసులతో కలిసి నృత్యం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**రేయింబవళ్లు బందోబస్తు**

గణేశ్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా నగరంలో పోలీసులు భారీగా బందోబస్తు నిర్వహించారు. ఉన్నతాధికారుల నుంచి కానిస్టేబుల్ స్థాయి సిబ్బంది వరకు పోలీసులు రేయింబవళ్లు విధుల్లో పాల్గొన్నారు. నిమజ్జన ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేశారు.

**సిబ్బందితో కలిసి సీపీ డాన్స్**

నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో సెక్రటేరియట్ వద్ద పోలీసులు సంబరాలు చేసుకున్నారు. డీజే పాటలు పెట్టుకుని సిబ్బంది నృత్యాలు చేశారు. ఈ సమయంలో హైదరాబాద్ సీపీ సజ్జనార్ కూడా వారితో కలిసి డాన్స్ చేశారు. ఉన్నతాధికారి తమతో కలిసి నృత్యం చేయడంతో పోలీసు సిబ్బంది మరింత ఉత్సాహంగా సంబరాలు జరుపుకొన్నారు.

**అధికారులూ పాల్గొన్న వేడుకల్లో**

సీపీ సజ్జనార్‌తో పాటు ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, అడిషనల్ జాయింట్ సీపీ తప్సిర్ ఇక్బాల్ కూడా డాన్స్ చేశారు. హైదరాబాద్‌కు చెందిన వివిధ జోన్ల డీసీపీలు సైతం ఈ సంబరాల్లో పాల్గొన్నారు. ఉన్నతాధికారులు, సిబ్బంది కలిసి ఉత్సాహంగా వేడుకలు చేసుకున్నారు.

**వైరల్‌గా వీడియోలు**

పోలీసులు డీజే పాటలకు డాన్స్ చేస్తున్న దృశ్యాలను పలువురు వీడియోలు తీశారు. ముఖ్యంగా సీపీ సజ్జనార్ పోలీసు సిబ్బందితో కలిసి డాన్స్ చేసిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. విధుల్లో నిబద్ధతతో పనిచేసిన పోలీసులు నిమజ్జనం ప్రశాంతంగా ముగియడంతో ఇలా సంబరాలు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

# సర్ నోటీసులు.. వ్యక్తిగత హాజరు అక్కర్లేదు

**మొదటిపేజీ తరువాయి**

హాజరయ్యారు. సర్ ప్రక్రియ, ఫారం6, ఓటర్లకు జారీ చేస్తున్న నోటీసులు తదితర అంశాలపై సమావేశంలో చర్చించినట్లు ఈసీ వెల్లడించింది.

ఫారం6కు జత చేసిన డిక్లరేషన్ విషయంలోనూ ఎన్నికల సంఘం తన వైఖరిని స్పష్టం చేసింది. SIR ఆదేశాల్లో భాగంగా అదనపు డిక్లరేషన్‌ను కోరుతున్నామని, ఫారం6లో మార్పు చేయలేదని ఈసీ పేర్కొంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా ఈసీ ప్రస్తావించింది.

సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల వివరాల్లో తేడాలు, గత ఓటర్ల జాబితాతో అనుసంధానం లేకపోవడం వంటి కారణాలతో పెద్ద సంఖ్యలో నోటీసులు జారీ అవుతున్నాయి. అయితే నోటీసు అందుకోవడం వల్ల వెంటనే ఓటరు జాబితా నుంచి పేరు తొలగించినట్లు కాదని ఎన్నికల ప్రక్రియలో స్పష్టం చేస్తున్నారు. సంబంధిత ఓటర్లు తమ అర్హతను నిర్ధారించేందుకు అవసరమైన పత్రాలను సమర్పించే అవకాశం ఉంటుంది.

ఇదిలా ఉండగా, కేంద్ర క్యాబినెట్ కార్యదర్శికి ఎన్నికల కమిషనర్లు రాసిన లేఖపై కూడా సమావేశంలో చర్చ జరిగినట్లు ఈసీ తెలిపింది. ఆ లేఖ ఈసీ లేదా ఐటీ విభాగాల విధానపరమైన అంశానికి సంబంధించినది కాదని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘానికి డిప్యుటేషన్‌పై వచ్చిన ఓ అధికారి పనితీరుకు సంబంధించిన అంశమే లేఖలో ఉందని పేర్కొంది.

సర్ కు సంబంధించి ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే జరిగాయని ఈసీ ఇప్పటికే వెల్లడించింది. బిహార్‌లో చేపట్టిన సర్, అనంతరం పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో చేపట్టిన సవరణ ప్రక్రియలకు సంబంధించిన ఆదేశాలను ముగ్గురు కమిషనర్లు ఆమోదించారని ఈసీ వర్గాలు తెలిపాయి.

ప్రస్తుతం కొనసాగుతున్న సర్ నేపథ్యంలో ఓటర్లకు జారీ అవుతున్న నోటీసులు, వాటికి స్పందించే విధానం, ఫారం6కు సంబంధించిన డిక్లరేషన్‌పై వివాదాలు చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో శనివారం ఈసీ సమావేశం నిర్వహించి పలు అంశాలపై స్పష్టత ఇవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది.



# ఖైరతాబాద్ బరిలో తెలంగాణ రక్షణ సేన

**మొదటిపేజీ తరువాయి**

ఉపశమనం లభించకపోవడంతో ఉప ఎన్నిక అనివార్యమైనట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి.

**ఫిరాయింపులపై విమర్శలు**

పార్టీ ఫిరాయింపులపై కవిత తీవ్రంగా స్పందించారు. ఒక పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీలోకి వెళ్లి ఎంపీగా పోటీ చేయడం సమర్థనీయం కాదని ఆమె వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల ద్వారా దానం నాగేందర్ తీరును పరోక్షంగా తప్పుబట్టారు. 2023లో బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. అనంతరం ఆయన అనర్హతకు సంబంధించిన వ్యవహారం న్యాయస్థానాల వరకు వెళ్లింది.

**ఓటర్ల జాబితాపై ఆరోపణలు**

కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణపైనా కవిత స్పందించారు. కేవలం క్లరికల్ తప్పుల పేరుతో ఓట్లు తొలగిస్తున్నారనే విమర్శలు ఉన్నాయని చెప్పారు. బీజేపీని ప్రసన్నం చేసుకునేలా ఓటర్ల జాబితా సవరణ జరుగుతోందన్న చర్చ ప్రజల్లో ఉందని ఆమె ఆరోపించారు. ఆదిలాబాద్ రిమ్స్‌లో వరుసగా చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని కవిత అన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలు గాడితప్పుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే ఈ రంగాలపై దృష్టి సారించి పరిస్థితులను చక్కదిద్దాలని డిమాండ్ చేశారు.

# 22A ఆస్తుల రిజిస్ట్రేషన్లకు గ్రీన్ సిగ్నల్..

**మొదటిపేజీ తరువాయి**

సమర్పించాల్సి ఉంటుంది.

న్యాయస్థానాల్లో కేసులు పెండింగ్‌లో ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్లు మాత్రం కోర్టు ఇచ్చే తుది తీర్పులు, ఆదేశాలకు లోబడే ఉంటాయి. వివాదాల్లో ఉన్న ఆస్తుల కేసు తీవ్రత, పరిధిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే వాటి రిజిస్ట్రేషన్‌పై అధికారులు తుది నిర్ణయం తీసుకుంటారు. ఈ రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో ఎలాంటి సమస్యలు, వివాదాలు తలెత్తినా వాటిని పరిశీలించేందుకు ప్రభుత్వం జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించే ఈ కమిటీలో అదనపు కలెక్టర్, జిల్లా రిజిస్ట్రార్, HMDA లేదా సంబంధిత స్థానిక సంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. 22A నిబంధనలకు సంబంధించి ఎదురయ్యే సందేహాలు, అభ్యంతరాలను ఈ జిల్లా స్థాయి కమిటీకి రిఫర్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

# కేసీఆర్.. జనం గుండెల్లో ఉన్నారు

**మొదటిపేజీ తరువాయి**

ఉన్న సమయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతుబంధు సొమ్ము సకాలంలో రైతుల ఖాతాల్లో జమయ్యేదని కేటీఆర్ గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటికే మూడుసార్లు రైతు భరోసా చెల్లింపులను ఎగ్గొట్టిందని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు.

రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అసంతృప్తి ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన పథకాలు, ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయాల మధ్య తేడాను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.



# జర్నలిస్టు ఫోరం జిల్లా జాయింట్ సెక్రటరీగా అంబటి సతీష్ కుమార్

**పెద్దపల్లి బ్యూరో, సెప్టెంబరు 26 (డీడీ9 వార్త):**

పెద్దపల్లి జిల్లా డిజిటల్ ఈపేపర్ & యూట్యూబ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా జాయింట్ సెక్రటరీగా జనం గొంతు తెలుగు దినపత్రిక బ్యూరో చీఫ్ అంబటి సతీష్ కుమార్ నియమితులయ్యారు.

ఈ మేరకు ఫోరం జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల రమేష్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ఫోరం తరఫున కృషి చేయాలని సూచించారు.

నూతనంగా నియమితులైన అంబటి సతీష్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, పాత్రికేయుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



అంబటి సతీష్ కుమార్ నియామకం పట్ల పలువురు జర్నలిస్టులు, పాత్రికేయ మిత్రులు అభినందనలు తెలిపారు.



# తెలంగాణ ఆత్మగౌరవ ధిక్కార స్వరం చాకలి ఐలమ్మ..

**మొదటిపేజీ తరువాయి**

వినిపించిన ధీరవనిత ఐలమ్మ అని, అణచివేతకు గురవుతున్న సబ్బండ కులాల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచారని కేసీఆర్ కొనియాడారు. నాటి భూస్వాములను ధైర్యంగా ఎదురించి ధిక్కారాన్ని చాటడమే కాకుండా, నాటి చట్టాల పరిధిలోని న్యాయస్థానాల్లో పోరాడి గెలిచి ప్రజాస్వామిక స్ఫూర్తిని ప్రదర్శించిన ఆమె పోరాట పంథా నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమన్నారు. ప్రజా ఆకాంక్షలకు వ్యతిరేకంగా సాగుతున్న ప్రస్తుత అస్తవ్యస్త పాలనా రాజకీయ పరిస్థితుల్లో, ఐలమ్మ చూపించిన ప్రజాస్వామిక పోరాట స్ఫూర్తి, తెలంగాణ సోయి నేటి యువత తప్పక అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. శాంతియుత పంథాలో తాను ప్రారంభించిన మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కూడా ఐలమ్మ అందించిన స్ఫూర్తి ఇమిడి ఉందనడంలో ఎలాంటి సందేహం లేదని గుర్తుచేశారు.

ఐలమ్మ గొప్పతనాన్ని, ఆమె పోరాట చరిత్రను భవిష్యత్తు తరాలకు చాటేందుకు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించే సాంప్రదాయాన్ని నెలకొల్పిందని కేసీఆర్ తెలిపారు. ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగానే పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో మహిళలు, శిశు సంక్షేమం, రైతాంగం, సబ్బండ కులాల అభ్యున్నతి కోసం అనేక వినూత్న పథకాలను అమలు చేశామన్నారు. తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేస్తూ, కుల వృత్తులకు జీవం పోసి సబ్బండ వర్గాల ఆర్థిక, సామాజిక ఆత్మగౌరవాన్ని సమున్నతంగా నిలబెట్టామని, ఆ నమూనా సాధించిన ఫలితాలు నేడు దేశానికే మార్గదర్శకంగా నిలిచాయని చెప్పారు. తెలంగాణ రైతాంగం, సబ్బండ కులాల అభ్యున్నతే లక్ష్యంగా పరిపాలన సాగించడం ద్వారా మాత్రమే ఐలమ్మకు మనం నిజమైన నివాళి అర్పించిన వాళ్లమవుతామని కేసీఆర్ స్పష్టం చేశారు.

# తెలంగాణలో పూరిగుడిసె లేని నవ సమాజమే లక్ష్యం

- **ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు లక్ష్యం: పొంగులేటి**
- **ప్రతి గుడిసెను పక్కా ఇల్లుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి**
- **ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో పేదలకే తొలి ప్రాధాన్యత**
- **పైరవీలకు తావులేకుండా ఇళ్ల మంజూరు**
- **గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యత**
- **నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తాం**
- **సీఎం రేవంత్ నేతృత్వంలో సమష్టి సంకల్పంతో ముందుకు**
- **జనగామలో ఇందిరమ్మ, 2BHK ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ**

**హైదరాబాద్, (డీడీ9 వార్త):**

తెలంగాణ వ్యాప్తంగా ఏ ఒక్క పేదవాడు పూరి గుడిసెలో నివసించకూడదన్నదే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గమంతా సమష్టిగా సంకల్పించి, రాష్ట్రంలోని ప్రతి గుడిసెను పక్కా ఇల్లుగా మార్చేందుకు చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. శనివారం జనగామ నియోజకవర్గంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరుపేదల సొంతింటి కలను నిజం చేసే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో ఎలాంటి పైరవీలకు తావులేకుండా, అత్యంత నిరుపేదలైన గుడిసెలలో జీవిస్తున్న కుటుంబాలకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన వెల్లడించారు.

ఈ క్రమంలోనే జనగామ నియోజకవర్గ పరిధిలోని సుమారు 500 పూరిగుడిసెల కుటుంబాలను గుర్తించి, వారందరికీ నూతన ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు మంత్రి ప్రకటించారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని ఉచితంగా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేయనుందని వివరించారు. ఈ మేరకు అర్హులైన లబ్ధిదారులకు వేదికపైనే అధికారిక మంజూరు పత్రాలను స్వయంగా అందజేశారు. ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని త్వరితగతిన పక్కా గృహాలను నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. పేద ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే దిశగా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి పారదర్శకంగా చేరుస్తామని ఈ సందర్భంగా మంత్రి పునరుద్ఘాటించారు.

# కాళ్లకల్ శివారులో . అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ గోదాంపై సివిల్ సప్లై పోలీసులు దాడులు!

**తూప్రాన్ సెప్టెంబర్ 26( డీడీ9 వార్త )**

మెదక్ జిల్లా కాళ్లకల్ శివారులో అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ గోదాం పట్టివేత గృహ సిలిండర్ల నుండి వాణిజ్య సిలిండర్లకు రీఫిల్లింగ్ దందా పౌరసరఫరాల, పోలీసుల సంయుక్త దాడులు మెదక్ జిల్లా కాళ్లకల్ శివారులో అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ గోదాంపై అధికారులు దాడులు నిర్వహించడం సంచలనంగా మారింది.

గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ సిలిండర్ల నుండి గ్యాస్ ను తీసి, వాణిజ్య సిలిండర్లలోకి అక్రమంగా రీఫిల్లింగ్ చేస్తున్నారన్న పక్కా సమాచారంతో పౌరసరఫరాల శాఖ అధికారులు, పోలీసులు, విజిలెన్స్ బృందాలు సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు ఈ గోదాంలో భారీగా డొమెస్టిక్, కమర్షియల్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. రీఫిల్లింగ్ కు ఉపయోగించే మోటార్లు, పరికరాలను కూడా అధికారులు సీజ్ చేశారు.

నిబంధనలకు విరుద్ధంగా తక్కువ ధర గృహ సిలిండర్లను ఎక్కువ ధరకు వాణిజ్య అవసరాలకు విక్రయిస్తూ ప్రభుత్వాన్ని, ప్రజలను మోసం చేస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ అక్రమ దందాపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు. ప్రయివేట్ పాయింట్ గ్యాస్ ఏజెన్సీ తీసుకొని అందులో నుండి 10 kg సెలెండర్ లకి మారుస్తూ అమ్మకాలు చేస్తున్నారు వాటి తో పాటు కొన్ని బీపీసీ ఐఓసీ సెలెండర్లు ఉన్నాయి ఈ ఏజెన్సీ ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచించుడాల్సిందే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.






## 8వ కాలనీ బీజేపీ మోర్చాలకు నూతన అధ్యక్షుల నియామకం

- **మహిళా మోర్చా అధ్యక్షురాలిగా మీణుగు మనోహర.. దళిత మోర్చా అధ్యక్షుడిగా దూడపాక కుమార్**

**పెద్దపెల్లి బ్యూరో, సెప్టెంబర్ 26 (డిడి9 వార్త):**

8వ కాలనీ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలిగా మీణుగు మనోహర, దళిత మోర్చా మండల అధ్యక్షుడిగా దూడపాక కుమార్ నియమితులయ్యారు.
ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, బీజేపీ సీనియర్ నాయకులు మూకిరి రాజు, మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వడ్డేపల్లి భారతి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు మచ్చ విశ్వాస్తో పాటు జిల్లా, రాష్ట్ర నాయకులకు నూతన అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు మహిళలు, దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ నాయకులు సూచించారు.
నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మీణుగు మనోహర, దూడపాక కుమార్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.





## జర్నలిస్టు ఫోరం జిల్లా కార్యదర్శి గ బేక్కం వీరేందర్.


PEDDAPALLI DIGITAL E PAPER & U-TUBE WORKING JOURNALIST FORUM
PEDDAPALLI DISTRICT
(Regd. No. 638/2026)
H.No. 8-5-304, Sanjay Nagar, GODAVARIKHANI-505 209, Dist. Peddapalli.

President KANUKUNTLA RAMESH Cell : 9849581770 | Vice-President GADDALA ANIL KUMAR Cell : 9676717199 | General Secretary MAMIDI SWAMY Cell : 9949427827

Joint Secretary : GODISHELA NAMBAIAH Cell : 9701616856
Treasurer KANNURI JAISH KUMAR Cell : 7893396729
Excutive Members : MODAMPALLI NAVEEN KUMAR Cell : 9849731461, CHILLARAPU SRINIVAS Cell : 9949670143

Date 26/09/2026

తేది:......................

నియామక పత్రము

పెద్దపల్లి జిల్లా డిజిటల్ ఈ పేపర్ వర్కింగ్ జర్నలిస్టు ఫోరం జిల్లా కార్యదర్శిగా డీడీ9 వార్త న్యూస్ రిపోర్టర్ బెక్కం వీరేందర్, తండ్రి: మల్లయ్య, నివాసము: సూర్యనగర్, గోదావరిఖని, మం॥రామగుండం, జిల్లా: పెద్దపల్లి గారికి నియామక పత్రము అందజేసినారు. ఈ రోజు నుంచి ఈ యొక్క నియామకము అమలులోకి వస్తుంది.

ఇట్లు
(కనుకుంట్ల రమేష్)
పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు
డిజిటల్ ఈ పేపర్ వర్కింగ్ జర్నలిస్టు ఫోరం
సెల్ నెం.9849561770




**డిడి9వార్త / పెద్దపల్లి సెప్టెంబర్ 27:**

పెద్దపల్లి జిల్లా డిజిటల్ ఈపేపర్ & యూట్యూబ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా కార్యదర్శి డిడి9వార్త విలేకరి ఆర్ సి, ఇంచార్జి బేక్కం వీరేందర్ నియమితులయ్యారు.ఈ మేరకు ఫోరం జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల రమేష్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ఫోరం తరపున కృషి చేయాలని సూచించారు.
నూతనంగా నియమితులైన బేక్కం వీరేందర్ మాట్లాడుతూ... జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, పాత్రికేయుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి నియామకానికి పలువురు జర్నలిస్టులు, పాత్రికేయ మిత్రులు అభినందనలు తెలిపారు.

## స్మశానవాటికకు రహదారి కరువు!

- **మృతదేహాలను తరలించడంలో తీవ్ర ఇబ్బందులు – శాశ్వత రహదారి నిర్మించాలని గ్రామస్థుల డిమాండ్**

**ఏటూరునాగారం సెప్టెంబర్ 26డీడీ 9 వార్త**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం ఎలిశెట్టిపల్లి గ్రామంలో స్మశానవాటికకు వెళ్లేందుకు సరైన రహదారి లేక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారి పూర్తిగా బురదమయంగా మారడంతో మృతదేహాలను స్మశానవాటికకు తరలించడం అత్యంత కష్టతరంగా మారుతోంది.
మృతదేహాన్ని చివరి మజిలీకి తీసుకెళ్లే సమయంలో కూడా రహదారి సమస్యతో అవస్థలు పడాల్సి రావడం గ్రామస్థుల్లో తీవ్ర ఆవేదనకు కారణమవుతోంది. అత్యవసర సమయంలో అంబులెన్స్‌లు, ఇతర వాహనాలు సైతం స్మశానవాటిక వరకు వెళ్లలేని పరిస్థితి నెలకొంటోందని వారు చెబుతున్నారు.
గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై హామీలు ఇస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు స్మశానవాటిక రహదారి సమస్యను మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ప్రజల కనీస అవసరాల్లో ఒకటైన స్మశానవాటికకు సరైన రహదారి లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి స్మశానవాటికకు శాశ్వత రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఎలిశెట్టిపల్లి గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.






# అవార్డులే ఆయనకు ఆభరణాలు స్నేహ బృందమే ఆయన ఆస్తులు

- **భారత్ గురు రత్న జాతీయ**
- **అవార్డు 2026 గ్రహిత**
- **మహమ్మద్ సర్వర్ అహ్మద్**
- **ప్రధానోపాధ్యాయులు.., ఉద్యోగ విరమణ పొందుతున్న మహమ్మద్ సర్వర్ అహ్మద్ ఉద్యోగ ప్రస్థానం....**

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం లోని పాప్కాపూర్ పాఠశాలలో పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడడంతో పాటు తమ లక్ష్యంగా పెట్టుకున్న ఆ ఉపాధ్యాయుడు ఏటూరు నాగారం ప్రాంతంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తమ పాఠశాలను నిర్వహిస్తూ అటు విద్యార్థులు తల్లిదండ్రుల, అధికారుల మన్ననలు పొందినారు. ఏటూరు నాగారం మండలం లోని ప్రాథమిక పాఠశాల పాప్కాపూర్ లో గత 14 సంవత్సరాలుగా పనిచేశారు. గ్రామస్తులు సహకారంతో పాఠశాలకు ఆటస్థలం కోసం రెండు ఎకరాల భూమి సేకరించడం జరిగింది. ఉపాధ్యాయుడు అంకితభావం గమనించిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లను ప్రైవేట్ పాఠశాలలకు పంపించమని శబదం చేశారు. ప్రస్తుతం ఏ ఒక్క విద్యార్థి కూడా ఆ గ్రామం నుండి ప్రైవేట్ పాఠశాలకు వెళ్లలేదు. గ్రామంలో కొంతమంది డ్రాప్స్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన కాకుల మర్రి లక్ష్మణ్ బాబు గారిచే పాఠశాల ఆవరణలో ఒక చేతి బోర్ వేయించడం జరిగింది. అలాగే కెనరా బ్యాంక్ మేనేజర్ తో మాట్లాడి పాఠశాలలో 4 ఫ్యాన్లు పెట్టుకోవడం జరిగింది. గ్రామంలో విద్యా బోధనతో పాటు గిరిజనులను సామాజికంగా గ్రామంలో యువతీ, యువకులు సుమారు 48 మందికి ఓపెన్ టెన్త్ పరీక్షలు వ్రాయించారు. అలాగే గ్రామంలో యువజన సంఘం, మహిళా సంఘాలు ఏర్పాటు చేసి వారికి కుట్టు మిషన్ల శిక్షణ, ఎలక్ట్రిషన్ శిక్షణ ఇప్పించడం జరిగింది. పాఠశాలలోబాల బాలికలకు వేరు వేరు మరుగుదొడ్లు నిర్మించారు. పాఠశాలలో ప్రభుత్వ సామాజిక, స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఇలాంటి ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకుని మరికొంతమంది ఉపాధ్యాయులు తమ పాఠశాలను తీర్చిదిద్దా తే బంగారు తెలంగాణ నిర్మించబడుతుందనీ ప్రశంసించడం జరిగింది. సర్వర్ అహ్మద్ ఉపాధ్యాయ వృత్తి తో పాటు పర్యావరణ కాపాడడం, గిరిజనుల్లో మూఢనమ్మకాలను నిర్మూలించడం తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఉపాధ్యాయ సంఘంలో ప్రాథమిక సభ్యులు నుండి టి ఆర్ టి యు లో సభ్యత్వం తీసుకొని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం చేపట్టిన అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. ములుగు జిల్లా తెలంగాణ టీచర్స్ యూనియన్ అధ్యక్షునిగా నియమితులై సంఘం బాధ్యతలు నిర్వహించారు.

**కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు....**

జనవరి 2018 తేదీన కలాం ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి వివిధ రంగాలలో ఉత్తములను గుర్తించి వారికి ఘన సన్మానాలు చేయడం జరిగింది. అలాగే ములుగు జిల్లా కేంద్రంలో కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 60 మంది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సన్మానించడం జరిగింది.
లక్ష్మీదేవి పేట గ్రామంలో విద్యావంతులైన పెద్దలకు, యువతి, యువకులకు విజ్ఞానాన్ని పెంపొందించడానికి తన సొంత గృహంలో గ్రంధాలయాన్ని ఏర్పాటు చేశారు .
తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పదవి కాలంలో ఉన్నప్పుడు, ఉపాధ్యాయులకు వారి వారి సమస్యలు పరిష్కారంలో ముందుండి సేవలు అందిస్తూ ఉపాధ్యాయులకు, అధికారులకు మధ్య వారధిగా పనిచేసి వారిచే మన్ననలను పొందారు.

**సర్వర్ అహ్మద్ కు అవార్డులు రివార్డులు...**

విద్య, ఇతర రంగాలలో మీ సేవలను గుర్తించి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల ద్వారా పొందిన అవార్డులు....
** ఒకటి జెడ్ పి హెచ్ ఎస్ రామన్నగూడెం 2012లో పాఠశాల సముదాయ లో ఉత్తమ పాఠశాల, ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తించి ఘనంగా సన్మానించడం జరిగింది.
**2017 సంవత్సరంలో గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించబడి మండల కేంద్రంలో అవార్డు పొందడం పొందారు.
** 2021లో ములుగు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా విశేష సేవలు అందించినకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు పొందారు. వీరి యొక్క విశిష్ట సేవలు గుర్తించి అంబేద్కర్ సంఘం ఏటూరునాగారం వారి ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది .
** భూపాలపల్లి జిల్లా లో దళిత, గిరిజన టీచర్స్ యూనియన్ మాత సావిత్రిబాయి పూలే జిల్లా అవార్డు తో ఘనంగా సన్మానం పొందారు.
** బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో షిరిడిలో జరిగిన ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు తో సన్మానించారు,
** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో అవార్డు తో ఘన సన్మానం జరిగింది.
తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా రూపాయలు 10,116 తో ఘన సన్మానం జరిగింది.
** శారద ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాదు రాష్ట్ర స్థాయి అవార్డు తో ఘనంగా సన్మానించారు.
** భారత్ గురు రత్న అవార్డు 100% లిటరసీ ఏపీ అండ్ తెలంగాణ హైదరాబాద్ రాష్ట్రంలోని రవీంద్రభారతిలో నేషనల్ అవార్డు సగర్వంగా స్వీకరించారు.
** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదవి విరమణ పొందుతున్న ఉత్తమ ఉపాధ్యాయుని గుర్తించి ఇచ్చిన అవార్డును స్వీకరించారు,
** తెలంగాణ ప్రభుత్వం ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ హైదరాబాద్ అధికారుల చేతులమీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డుతో ఘనంగా సన్మానించారు.
... తేదీ 1:7:20 24 రోజున ఏటూరు నాగారం నుండి వెంకటాపూర్ (రామప్ప)మండలంలోని ప్రాథమిక పాఠశాల నర్సింగాపూర్ కు బదిలీపై రావడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు గా బాధ్యతలు స్వీకరించి అట్టి పాఠశాలలో 18 మంది విద్యార్థుల నుండి 34 మంది విద్యార్థుల వరకు పెంచడం జరిగింది. అలాగే గ్రామంలో 100% ఎన్రోల్మెంట్ జరిగింది. విద్యార్థులకు డిజిటల్ టీవీ తో విద్య బోధన జరుగుచున్నది. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఆరుగురు విద్యార్థులను వివిధ గురుకులాలకు పంపించడం జరిగింది. విద్యార్థుల హాజరు శాతం పెంచడానికి గాను సోదర ఉపాధ్యాయుడు మాదాసు సుమన్ సహకారంతో పిల్లలకు విద్యాతో పాటు ఆటలు, పాటలు, క్విజ్ స్వయం పరిపాలన దినోత్సవం, పాఠశాల వార్షికోత్సవం తో పాటు విద్యా సంవత్సరంలో వివిధ పండుగల రోజులలో ఆ పండుగలకు చెందిన ప్రత్యేక నేపథ్యాన్ని ప్రతిబింబించే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.








**సర్వర్ అహ్మద్ వివరణ..**

గత కొన్ని సంవత్సరాలుగా ఏటూరు నాగారం మండలంలోని పాప్కాపూర్ మారుమూల ప్రాంతాలలో ఉపాధ్యాయునిగా, సామాజిక కార్యకర్తగా పనిచేస్తూ క్రమంలో నాకు వచ్చిన అవార్డు, రివార్డుకు లకు సహకరించిన ప్రతి ఒక్కరికి నా యొక్క హృదయపూర్వక నమస్కారములు, ఉపాధ్యాయ వృత్తిలో నాకు సహకరించిన అధికారులకు, ఉపాధ్యాయులకు, ప్రజా ప్రతినిధులకు , గ్రామస్తులకు విద్యార్థులు తల్లిదండ్రులకు ప్రతి ఒక్కరికి నా యొక్క ధన్యవాదములు..

## ఘనంగా ట్రేడ్ ఎక్స్ పోస్టర్ ఆవిష్కరించిన మేయర్ మహంకాళి స్వామి.

**డిడి9వార్త / రామగుండం సెప్టెంబర్ 27:**

శంషాబాద్ లో జరుగుతున్నటువంటి ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ను రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి వారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ప్రతి సంవత్సరం జరిగే ఈ ట్రేడ్ ఎక్స్ పోస్టర్ ప్రతి ఒక్క ఫోటో& వీడియో గ్రాఫర్ తమ తమ నైపుణ్యాన్ని పెంచుకొనుటకు కొత్త టెక్నాలజీని అప్డేట్ చేసుకొనుటకు ఇలాంటి ట్రేడ్ ఎక్స్ ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరు ఈ యొక్క ట్రేడ్ ఎక్స్పోర్ట్ వెళ్లి తన నైపుణ్యాన్ని పెంచుకోవాలని తెలియజేశారు. మరియు తేదీ:041026 ఆదివారం రోజున ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎక్స్పోకు బస్సు బయలుదేరునని తెలిపారు. ఇట్టి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు నెలికంటి రాము, దాసరి సాంబమూర్తి, గడ్డం శ్రీనివాస్, సంజీవ్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శనిగరపు, మల్లేష్ ప్రధాన కార్యదర్శి దుస్స మహేష్, కోశాధికారి రామగిరి శ్రీనివాస్, రాష్ట్ర మాజీ మహిళ ప్రధాన కార్యదర్శి దమ్మాల తులసి, రెడ్డి భాస్కర్, చిప్ప కుమారస్వామి, గడమల్ల రఘు, ఎంబరి గంగాధర్, దాగం రాకేష్, కోడి రామకృష్ణ, దాసరి కిషోర్ ,మోరవిక్రమ్,




దాసరి కిరణ్, బిసాడి శివప్రసాద్ ,ములుకుంట్ల శ్రీనివాస్, నస్పూరి రమేష్, కల్లెపల్లి సాగర్, తదితర 50 మందికి పైగా ఫోటోగ్రాఫర్లు పాల్గొనడం జరిగింది.

## అసెంబ్లీ సెంట్రల్ హాల్‌లో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**మణుగూరు. సెప్టెంబర్ 26 (డి డి 9వార్త)**

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసన సభ సెంట్రల్ హాల్‌లో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ శ్రీ పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణలో సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ గారు సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.
అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన చాకలి ఐలమ్మ గారి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అన్యాయాన్ని ఎదిరిస్తూ, పేదలు మరియు బలహీన వర్గాల ప్రజల కోసం ఆమె చూపిన పోరాట పటిమ, ధైర్యసాహసాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు.చాకలి ఐలమ్మ గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆమె జయంతి సందర్భంగా తెలంగాణ సమాజం మొత్తం ఆమె సేవలను, పోరాట స్ఫూర్తిని స్మరించుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.



## మణుగూరు కు అదనపు కోర్టు కేటాయింపు పట్ల హర్షం వ్యక్తం చేసిన.. మణుగూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రకాని గురుకృష్ణ.

**మణుగూరు. సెప్టెంబర్ 26 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు కోర్టుకు అదనపు కోర్టును కేటాయిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల మణుగూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రకాని గురుకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ, మణుగూరు ప్రాంతంలో పెండింగ్ లో ఉన్నటువంటి కేసుల సత్వర పరిష్కారానికి ఇది ఎంతో దోహద పడుతుందని అన్నారు. మణుగూరు కు అదనపు కోర్టు ఏర్పాటుతో కక్షిదారుల సమయం, వ్యయ ప్రయాసలు తగ్గడంతో పాటు త్వరితగతిన న్యాయం అందే అవకాశం ఉంటుందన్నారు. మణుగూరు ప్రాంతీయ అవసరాలను గుర్తించి అదనపు కోర్టు మంజూరు కొరకు చొరవ చూపిన గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోర్ట్‌ఫోలియో, జడ్జ్ శ్రీ జస్టిస్ జె. శ్రీనివాస్ రావు గారికి , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జి శ్రీమతి జి. ప్రేమలత గారికి స్థానిక పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మరియు మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



DD9 వార్త
తెలుగు దినపత్రిక

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సదుపాయాలు
- వైద్యులు, సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలి: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

**పరకాల,సెప్టెంబర్ 26, డి డి 9వార్త**

ప్రజలకు మెరుగైన,నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని హన్మకొండ జిల్లా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు.పరకాల పట్టణంలో నూతనంగా నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చిన 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఓపీ వైద్య సేవలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రారంభించారు.అంతకుముందు ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన గణపతి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా ఆసుపత్రిలో వైద్యులచే ఆరోగ్య పరీక్షలు చేయించుకుని ఓపీ సేవలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఫార్మసీ,జనరల్ వార్డు, గైనకాలజీ,ఎఎన్‌సీ,ల్యాబొరేటరీ తదితర విభాగాలను ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, వైద్యాధికారులు ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన రోగులకు వైద్యులు వివిధ పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన,నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పరకాల,పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ ఆసుపత్రి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పరకాలలో నూతనంగా నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చిన 100 పడకల ఏరియా ఆసుపత్రి ద్వారా పరకాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన,నాణ్యమైన ప్రభుత్వ వైద్యం మరింత అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పెండింగ్ బిల్లులను మంజూరు చేయించామని తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 12 విభాగాల్లో దాదాపు 27 మంది వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారని ఎమ్మెల్యే వెల్లడించారు.ఆసుపత్రిలో ఇంకా ఏవైనా వైద్య సదుపాయాలు అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు,సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు.వైద్యులు, సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించినప్పుడే ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై మరింత నమ్మకం పెరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ఆధునిక వైద్య సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందని పేర్కొన్నారు.వైద్యులు,సిబ్బంది సహకారంతో పరకాల ఏరియా ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి ఏ+ కేటగిరీకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్‌కుమార్,మున్సిపల్ కమిషనర్ పవన్,ఆర్డీవో డీఎస్ వెంకన్న, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వంశీకృష్ణ,పలువురు ప్రజాప్రతినిధులు,వైద్యులు,వైద్య సిబ్బంది,అధికారులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# ఆడబిడ్డలకు అండగా రేవంతన్న సర్కార్.

- కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం.
- మహిళామణుల ఆత్మగౌరవాన్ని మరింత పెంచే దిశగా ఇందిరమ్మ చీరలు.
- రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.

**డిడి9వార్త / పెద్దపల్లి సెప్టెంబర్ 27:**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లీ ఆర్.ఆర్ గార్డెన్స్ లో శనివారం రోజున ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి పట్టణ సోదరిమణులకు రేవంతన్న కానుకగా స్థానిక నాయకులతో కలిసి ఇందిరమ్మ చీరలను పంపిణి చేసిన సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా రేవంతన్న సర్కార్ అడుగులు వేస్తుందని తెలంగాణ ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో మహిళల అభివృద్ధి శూన్యం అని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండి మహిళలను కోటీశ్వరులను చేయాలనే గట్టి సంకల్పంతో ముందుకు వెళ్తుందని కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలు గమనిస్తున్నారని ఈ సందర్బంగా అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మహిళా సోదరీమణుల సౌకర్యార్థం రూ. 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం చేసుకోవడం జరిగిందని ఆ భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్ర మహిళలకు, మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకరిస్తుందని పెద్దపల్లి ప్రాంత మహిళామణులను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా పెద్దపల్లిలో మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, ఇందిరమ్మ బస్సులు, ఇందిరా మహిళా క్యాంటీన్ ల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మహిళల ఆత్మగౌరవాన్ని మరింత పెంచే దిశగా నాణ్యమైన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామని ఈ సందర్బంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్, పట్టణ కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, మహిళా సంఘాల వారు మరియు తదితరులు పాల్గొన్నారు.





# రామయ్యకు కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

- భద్రాద్రి రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం

**భద్రాచలం టౌన్, సెప్టెంబరు 26 (డీ డీ 9 వార్త)**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి శనివారం నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన అర్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.



# గెస్ట్, కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి.

**మణుగూరు. సెప్టెంబర్ 26 (డి డి 9వార్త)**

తెలంగాణ రాష్ట్రంలోని గెస్ట్ మరియు కాంట్రాక్ట్ లెక్చరర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గెస్ట్, కాంట్రాక్ట్ లెక్చరర్లకు సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువచ్చారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. గెస్ట్ మరియు కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యలను పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం లభించేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు తెలిపారు.



# కరకట్టపై భక్తుల కష్టాలు

- భద్రాచలంలో గణేశ్ భక్తులకు కష్టాలే కష్టాలు
- గంటల తరబడి కరకట్టపైనే నిరీక్షణ.. కనీస వసతులు కరువు
- ఒక్క లాంచ్‌తో నిమజ్జనం.. భారీగా పెరుగుతున్న విగ్రహాల క్యూ

**భద్రాచలం టౌన్ , సెప్టెంబరు 26 (డీ డీ 9 వార్త)**

గణేశ్ నిమజ్జనానికి వచ్చిన భక్తులకు భద్రాచలంలో కష్టాలు తప్పడం లేదు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ విగ్రహాలను తీసుకొచ్చిన భక్తులను కొరవరం రోడ్డు జాతీయ రహదారి నుంచి గోదావరి విమోచన ఘాట్ వరకు కరకట్టపై గంటల తరబడి నిలిపివేస్తున్నారు. సరైన ఏర్పాట్లు లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కరకట్టపై తాగునీరు, ఇతర కనీస వసతులు లేకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల పరిస్థితి దయనీయంగా మారింది. వాహనాల పక్కనే వంట చేసుకొని భోజనం చేస్తూ, అక్కడే నిద్రించే పరిస్థితి నెలకొంది. ఇంతటి దారుణమైన పరిస్థితులను గతంలో ఎప్పుడూ చూడలేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నెమ్మదించిన నిమజ్జనం**

విగ్రహాలను ఎప్పటికప్పుడు నిమజ్జనానికి తరలించేందుకు సరిపడా సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడంతో ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. కేవలం ఒక్క లాంచ్ ద్వారా నిమజ్జనం నిర్వహిస్తుండటంతో విగ్రహాల క్యూ రోజురోజుకూ పెరుగుతోంది. గంటల తరబడి వేచి ఉండాల్సి రావడంతో భక్తుల్లో అసహనం వ్యక్తమవుతోంది.

**భారీ విగ్రహంతో తప్పిన పెను ప్రమాదం**

శుక్రవారం రాత్రి హైదరాబాద్ నుంచి తీసుకొచ్చిన భారీ గణేశ్ విగ్రహం నిమజ్జనం సమయంలో అదుపుతప్పడంతో పెను ప్రమాదం తప్పింది. సిబ్బంది కొరతతో పాటు సమన్వయం లోపించడంతోనే ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిమజ్జనానికి వచ్చే విగ్రహాలను త్వరితగతిన తరలించేలా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయడంతో పాటు మరిన్ని లాంచ్‌లు అందుబాటులోకి తీసుకురావాలని భక్తులు కోరుతున్నారు. అలాగే కరకట్టపై తాగునీరు, వైద్య, పారిశుధ్య తదితర కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.





# జనగామలో అభివృద్ధికి మంత్రి పొంగులేటి శ్రీకారం

**జనగామ సెప్టెంబర్ 26(డిడి 9వార్త )బ్యూరో**

జనగామ జిల్లా కేంద్రంలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి(మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ) మున్సిపాలిటీ కి చెందిన 16 చెత్త సేకరణ ఆటోలు, ఒక జేసీబీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్ రూం పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. తెలంగాణను పూరి గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు, పేదలకు సన్న బియ్యం అందిస్తున్నాం. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు ఇందిరమ్మ ఇండ్లను ఇస్తాం. రైతును రాజు చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. జనగామ మున్సిపాలిటీ అభివృద్ధికి దసరా పండుగ లోపు రూ.10 కోట్ల నిధులు మంజూరు చేస్తాం" అని అన్నారు.

ప్రభుత్వ సేవలు పొందండి

అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి MLA పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధనవంతి, వైటీడీఏ సభ్యుడు లకావత్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, వైస్ చైర్మన్ బుషా పర్వతాలు, మార్కెట్ చైర్మన్ భాను శివరాజ్ యాదవ్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# గ్రేస్ మిషన్ సొసైటీ ఆధ్వర్యంలో అమ్మానాన్న వృద్ధాశ్రమం ప్రారంభం..

- వృద్ధాశ్రమాన్ని ప్రారంభించిన సర్పంచు, ఉప సర్పంచులు.

**మణుగూరు. సెప్టెంబర్ 26 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని సమితి సింగారం గ్రామ పంచాయతీ పరిధి లోని వాగు మల్లారం గ్రామంలో గ్రేస్ మిషన్స్ సొసైటీ వారి ఆధ్వర్యంలో గ్రేస్ అమ్మానాన్న అనాధ వృద్ధుల ఆశ్రమాన్ని సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, లంక మల్లారం గ్రామపంచాయతీ సర్పంచ్ పూణెం రమేష్, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ లు శనివారం నాడు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, గ్రేస్ మిషన్స్ వ్యవస్థాపకులు జాకబ్స్ గారి ఆధ్వర్యంలో.. మణుగూరులో అనాధ వృద్ధుల ఆశ్రమాన్ని ప్రారంభించుకోవటం ఎంతో సంతోషంగా ఉందని, గత 30 సంవత్సరాల పైబడి ఏజెన్సీ ప్రాంతంలో ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు విద్యా, వైద్యం మరియు వివిధ సేవా కార్యక్రమాల ద్వారా ఆదుకొని వారి జీవితాల్లో సంతోషాన్ని నింపుతున్న జాకబ్స్ గారు ఈ ప్రాంతంలో అనాధ వృద్ధుల కోసం అమ్మానాన్న అనాధ వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేసి నిరుపేద అనాధ వృద్ధులకు మంచి ఆశ్రయాన్ని కల్పించడం అభినందనీయమని అన్నారు. నిరుపేద అనాధ వృద్ధులు ఈ ఆశ్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోలపిన్ని మానస, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి యాకూబ్ అలీ, పుల్లయ్య, సామెల్ , వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పాస్టర్లు మరియు సేవకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు ఉచిత వైద్య శిబిరం

**భద్రాచలం టౌన్, సెప్టెంబరు 26 (డీ డీ9 వార్త)**

బండారు చందర్‌రావు (బీసీఆర్) ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు భద్రాచలంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవన ఆవరణలో షుగర్, బీపీ బాధితుల కోసం వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏజే రమేష్ తెలిపారు. బీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన నెల వైద్యం కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ చివరి ఆదివారం ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ బి. పవన్‌కుమార్, డాక్టర్ నీరజారెడ్డి, డాక్టర్ ఎలిపే ఉదయ్, డాక్టర్ శ్రీతేజస్విని పాల్గొని సేవలు అందించనున్నారు. గత నెల నిర్వహించిన శిబిరానికి సుమారు 150 మంది షుగర్, బీపీ బాధితులు హాజరయ్యారని ఏజే రమేష్ తెలిపారు.ఉదయం 6 గంటల నుంచి షుగర్ పరీక్షల కోసం మొదటి విడత రక్త నమూనాల సేకరణ ప్రారంభమవుతుందని, బాధితులకు ఉచితంగా అల్పాహారం అందిస్తామని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగనున్న శిబిరంలో కేవలం రూ.100కే నెల రోజులకు సరిపడే షుగర్, బీపీ మందులు అందించనున్నట్లు వెల్లడించారు.

## నిమజ్జనం కోసం గోదారి పట్టుకు చేర్చిన విగ్రహాలు
## విగ్రహాల నిమజ్జనం కొనసాగుతున్న దృశ్యం

- **భద్రాద్రిలో గణనాథుల సందడి**
- **తుది దశకు చేరిన గణేష్ నిమజ్జనాలు**
- **రాష్ట్రం నలుమూలల నుంచి తరలివస్తున్న విగ్రహాలు.. కిటకిటలాడుతున్న జాతీయ రహదారి**
- **ఇప్పటికే 1350 విగ్రహాల నిమజ్జనం.. మరో 500 వరకు వచ్చే అవకాశం**
- **నిమజ్జనం తర్వాత రామయ్య దర్శనానికి పోటెత్తుతున్న భక్తులు**

**భద్రాచలం, సెప్టెంబరు 26**

భద్రాచలంలో గణేష్ నిమజ్జనాల సందడి తుది దశకు చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణనాథులను నిమజ్జనం చేసేందుకు భక్తులు భారీ సంఖ్యలో భద్రాచలానికి తరలివస్తుండటంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. కూనవరం రోడ్డులోని జాతీయ రహదారి నుంచి గోదావరి నిమజ్జన ఘాట్ వరకు గణనాథుల విగ్రహాలతో కరకట్ట ప్రాంతం కిక్కిరిసిపోతోంది. గత వారం రోజులుగా రాత్రింబవళ్లు నిమజ్జన కార్యక్రమాలు కొనసాగుతుండగా, ఇప్పటి వరకు 2,040 విగ్రహాలు గోదావరిలో నిమజ్జనం చేసినట్లు అధికారులు తెలిపారు. మరో 500 వరకు విగ్రహాలు భద్రాచలానికి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీంతో ఆదివారం, సోమవారం కూడా నిమజ్జన కార్యక్రమాలు కొనసాగే పరిస్థితి కనిపిస్తోంది. కరీంనగర్ , వరంగల్ , ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్ పరిసర ప్రాంతాలతో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో గణనాథుల విగ్రహాలు భద్రాచలానికి తరలివస్తున్నాయి. భారీ విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో తీసుకొస్తుండటంతో జాతీయ రహదారిపై ఎక్కడ చూసినా గణనాథులే కనిపిస్తున్నారు. విగ్రహాలను తీసుకొచ్చే వాహనాలు కరకట్ట వైపు వరుసగా నిలుస్తుండటంతో రహదారులపై సందడి నెలకొంది. నిమజ్జన ఘాట్ వద్ద ఒక్కో విగ్రహాన్ని గోదావరిలోకి తరలించి నిమజ్జనం చేయడానికి సమయం పడుతుండటంతో క్యూలు గంటల తరబడి కొనసాగుతున్నాయి. నిమజ్జనం కోసం వచ్చిన భక్తులు తమ వంతు కోసం వేచి ఉండాల్సి రావడంతో కొందరు అసహనానికి గురవుతున్నారు. గంటల తరబడి క్యూలో నిలబడలేక కొందరు గోదావరి బ్రిడ్జిపై నుంచే విగ్రహాలను నదిలోకి వదులుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. బ్రిడ్జి పై నుంచి విగ్రహాలను నిమజ్జనం చేయవద్దని పోలీసులు పదేపదే సూచిస్తున్నప్పటికీ కొందరు పట్టించుకోకుండా నదిలోకి విగ్రహాలను వదులుతున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి చర్యల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో గోదావరి ఘాట్, కరకట్ట, జాతీయ రహదారి పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జనానికి వచ్చే వాహనాలు, తిరిగి వెళ్లే వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తున్నారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు వాహనాలను నియంత్రిస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. గోదావరి తీరంలో భద్రతా చర్యలను ముమ్మరం చేశారు. భక్తులు నదిలోకి ప్రమాదకర ప్రాంతాల్లో వెళ్లకుండా పోలీసులు సూచనలు చేస్తున్నారు.

**నిమజ్జనం తర్వాత రామయ్య దర్శనం**

భద్రాచలానికి గణనాథుల నిమజ్జనం కోసం వచ్చిన భక్తుల్లో చాలామంది నిమజ్జనం అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామివారిని దర్శించుకుంటున్నారు. దీంతో భద్రాద్రి దేవస్థానంలోనూ భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరిగింది. తెల్లవారుజాము నుంచే భక్తులు పవిత్ర గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి రామయ్య దర్శనానికి తరలివస్తున్నారు. గోదావరిలో నిమజ్జనం పూర్తి చేసుకున్న అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఒకవైపు గోదావరి తీరంలో గణనాథుల నిమజ్జనాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా.. మరోవైపు రామయ్య దర్శనానికి వస్తున్న భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడుతున్నాయి. నిమజ్జనం కోసం ఇతర జిల్లాల నుంచి వచ్చిన భక్తులు భద్రాచలం ఆలయాన్ని దర్శించుకోవడంతో పాటు పట్టణంలోని పలు ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శిస్తున్నారు.

**పర్ణశాలకు పోటెత్తుతున్న భక్తులు**

భద్రాచలంతో పాటు పర్ణశాలకు కూడా భక్తుల రద్దీ పెరిగింది. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు భద్రాద్రి రాముడిని దర్శించుకున్న అనంతరం పర్ణశాలకు వెళ్తున్నారు. అక్కడ సీతారాముల పాదుకా ప్రాంతం, రామాలయం, ఇతర ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శిస్తున్నారు. దీంతో భద్రాచలం నుంచి పర్ణశాల వరకు భక్తుల సందడి కనిపిస్తోంది.

గణేష్ నిమజ్జనాలు మరో రెండు రోజుల పాటు కొనసాగనున్న నేపథ్యంలో భద్రాచలానికి మరిన్ని విగ్రహాలు తరలివచ్చే అవకాశం ఉంది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. పోలీసులు, దేవస్థానం అధికారులు, మున్సిపల్ , రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లను కొనసాగిస్తున్నారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. గోదావరి వద్ద భద్రతా సూచనలు పాటించాలని, పోలీసులకు సహకరించాలని అధికారులు కోరుతున్నారు. గణనాథుల నిమజ్జనం, గోదావరిలో పుణ్యస్నానాలు, రామయ్య దర్శనాలతో భద్రాచలంలో శుక్రవారం భక్తి సందడి నెలకొంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో పట్టణంలోని ప్రధాన రహదారులు, గోదావరి కరకట్ట, ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. మరో రెండు రోజులపాటు ఇదే తరహాలో భక్తుల రద్దీ కొనసాగే అవకాశం ఉండటంతో అధికారులు అన్ని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.





## ఆ భూమి ఏ గ్రామ శివారు..? అధికారుల మౌనం దేనికి..?

- **కోట్లాది రూపాయల విలువైన భూమిని కాజేసేందుకు అధికార పార్టీ నాయకుల యత్నం..?**
- **కబ్జా చేశారని తెలిసినా చర్యలు తీసుకోని తహసీల్దార్,ఆర్ డి ఓ**
- **రెవెన్యూ అధికారులు భూ కబ్జాదారులకు వంత పాడుతున్నారా...?**
- **వరుస భూ ఆక్రమణలతో చెలరేగిపోతున్న కబ్జాదారులు.**
- **కోట్లాది విలువైన భూమిపై కన్ను.. కబ్జాపై అధికారుల మౌనం ఎందుకు..?**
- **ప్రభుత్వ భూములకు దిక్కెవరు..? రెవెన్యూ యంత్రాంగం స్పందించేదెప్పుడు?**

**శాయంపేట, సెప్టెంబర్ 26,డి డి 9వార్త**





హన్మకొండ జిల్లా శాయంపేట మండలం లోని గోవిందాపూర్ పరిధిలోని ప్రభుత్వ భూమిపై వివాదం రోజురోజుకూ ముదురుతోంది. విలువైన ప్రభుత్వ భూమిపై కొందరు ప్రజాప్రతినిధులు,స్థానికులు కన్నేశారనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో రెవెన్యూ అధికారుల తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.భూమి తమ గ్రామ శివారులోనే ఉందంటూ తహరాపూర్, గోవిందాపూర్ గ్రామాలకు చెందిన కొందరు వాదనలు వినిపిస్తుండటంతో అసలు ఈ భూమి ఏ గ్రామ పరిధిలోకి వస్తుంది, ఆ భూమి ప్రభుత్వాన్నిదా ప్రైవేట్ వ్యక్తులద అన్న ప్రశ్నకు అధికారులే స్పష్టత ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది.ప్రభుత్వ భూమేనని నోటీసులు ఇచ్చిన మళ్లీ అందులో పండ్ల మొక్కలు పెడతానని యత్నించడంతో సమాచారం అందుకున్న అధికారులు అక్కడికి వెళ్లి అడ్డుకున్నారు. నోటీసులు ఇచ్చిన అదే తరహాలో జరుగుతుందంటే అధికారుల తీరును చూస్తుంటే చాలా ముచ్చటేస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు.

**ఆ ఊరి నుంచి ముగ్గురు..**
**ఈ ఊరి నుంచి ముగ్గురు..!**

ఈ భూమి వ్యవహారంలో ఇరు గ్రామాలకు చెందిన కొందరు ప్రజాప్రతినిధులు,నాయకుల పేర్లు తెరపైకి వస్తున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.''మా గ్రామానిదే భూమి''అంటూ ఇరువైపుల నుంచి వాదనలు వినిపిస్తుండటంతో వివాదానికి అసలు కారణమేంటన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఆ ఊరి నుంచి ముగ్గురు..ఈ ఊరి నుంచి ముగ్గురు నాయకులు రంగంలోకి దిగారనే ప్రచారం స్థానికంగా హాట్‌టాపిక్‌గా మారింది.

**కోట్ల విలువైన భూమిపై కన్ను..?**

ప్రభుత్వ భూమి విలువ కోట్లాది రూపాయల్లో ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.ఇంత విలువైన భూమిపై హక్కులు,కబ్జాల విషయంలో వివాదం తలెత్తుతున్నా రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయిలో స్పందించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.భూమి హద్దులు,సర్వే నంబర్లు, రికార్డులు,గ్రామ శివారు అంశాలపై సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**కబ్జా ఆరోపణలు తెలిసినా చర్యలు లేవా..?**

ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందనే సమాచారం ఉన్నప్పటికీ ప్రభుత్వ భూమే నని తేల్చినా మళ్ళీ పండ్ల మొక్కలు పెడతామని దిగడంతో విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు వెళ్లి అడ్డుకున్నారు. నోటీసులు ఇచ్చిన ఆ భూమిపై కబ్జా దారులు ఎగబడడం అంటే సంబంధిత తహసీల్దార్,ఆర్డీవో స్థాయిలో స్పష్టమైన చర్యలు కనిపించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉన్నప్పటికీ,వివాదం కొనసాగుతున్నా ఎందుకు మౌనం వహిస్తున్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**రెవెన్యూ అధికారుల మౌనం దేనికి సంకేతం..?**

ప్రభుత్వ భూముల విషయంలో అధికారులు మౌనం వహిస్తే కబ్జాదారులకు మరింత ధైర్యం వస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వరుసగా భూ ఆక్రమణల ఆరోపణలు వెలువడుతున్న నేపథ్యంలో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ప్రభుత్వ భూములను గుర్తించి,హద్దులు ఏర్పాటు చేసి, రికార్డులను బహిర్గతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రభుత్వ భూములకు దిక్కెవరు..?**

ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులే నిర్లక్ష్యం వహిస్తే భూములకు రక్షణ ఎక్కడ అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సమగ్ర సర్వే నిర్వహించాలని,ఆ భూమి ఏ గ్రామ శివారులో ఉందో, ప్రభుత్వానిదా, ప్రైవేటు వ్యక్తులదా అధికారికంగా తేల్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,నిరాధార ఆరోపణలైతే వాస్తవాలను అధికారికంగా వెల్లడించాలని కోరుతున్నారు. గోవిందాపూర్ ప్రభుత్వ భూమి వివాదంపై రెవెన్యూ శాఖ ఎప్పుడు నోరు విప్పుతుంది..? భూమి ఎవరిది కాదు..ప్రభుత్వానిదైతే దాన్ని కాపాడే బాధ్యత ఎవరిది..?



## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం..!

- **భూమి.. ఆత్మగౌరవం.. సామాజిక న్యాయం కోసం సాగిన వీరనారి పోరాటం**
- **అణచివేతకు ఎదురొడ్డి నిలిచిన ఐలమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శం**
- **ప్రజా హక్కుల పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమిద్దాం**

**శాయంపేట, సెప్టెంబర్ 26, డి డి 9వార్త**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ,వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని, ఆమె ఆశయాలను నేటి తరానికి అందిస్తూ ప్రజా హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగాలని రజక సంఘం నాయకులు పిలుపునిచ్చారు.చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రజక సంఘం కుల పెద్ద మునుకుంట్ల రవి మాట్లాడుతూ నాటి భూస్వామ్య,దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ ధైర్యంగా నిలబడి పేదలు,కూలీలు,మహిళల హక్కుల కోసం పోరాడిన స్ఫూర్తిదాయకమైన నాయకురాలని కొనియాడారు.అణచివేతకు ఏమాత్రం భయపడకుండా తన హక్కుల కోసం పోరాడిన ఆమె జీవితం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. చాకలి ఐలమ్మ పోరాటం కేవలం ఒక వ్యక్తి పోరాటం కాదని,భూమి,ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం సాగిన ప్రజా పోరాటానికి ప్రతీక అని పేర్కొన్నారు.ఆమె చూపిన ధైర్యం, తెగువ,పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని నేటి సమాజంలో పేదలు, కార్మికులు,రైతులు,మహిళలు, విద్యార్థులు,యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రత్యేకంగా యువత విద్య,వైద్యం,ఉపాధి వంటి ప్రాథమిక హక్కుల సాధన కోసం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.సామాజిక వివక్ష,దోపిడీ,అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాలను కొనసాగించాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు. అనంతరం "చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తాం.. ప్రజా హక్కుల కోసం ఐక్యంగా పోరాడతాం" అంటూ రజక సంఘం నాయకులు నినాదాలు చేశారు. వీరనారి ఐలమ్మ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సామాజిక సమానత్వం,ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడి అశోక్, ఉపసర్పంచ్ అలువాల భాస్కర్,వార్డు సభ్యులు,కారోబర్ మురళి ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు,వివిధ కుల సంఘాల నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గిరిజన సంక్షేమ సమస్యలపై సమగ్ర చర్చ.

- **గిరిజన సంక్షేమ శాఖ సమస్యలపై చైర్మన్ పాయం వెంకటేశ్వర్లకు వినతిపత్రం అందజేసిన కమిటీ సభ్యులు.**

**మణుగూరు. సెప్టెంబర్ 26 (డి డి 9వార్త)**

తెలంగాణ శాసనసభ షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) సంక్షేమ కమిటీ చైర్మన్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన 2026-27 సంవత్సరానికి సంబంధించిన కమిటీ సమావేశం శనివారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ భవనంలోని కమిటీ హాల్ నెం.1లో నిర్వహించారు.ఈ సమావేశంలో కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లుతో పాటు కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బాలు నాయక్ నేనావత్, ఎమ్మెల్యే డా. మురళి నాయక్ భూక్యా, ఎమ్మెల్యే కోవా లక్ష్మి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి పింగిలి పాల్గొన్నారు.

అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖకు చెందిన ఉన్నతాధికారులు సభ్యసాచి ఘోష్, ఐఏఎస్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సంతోష్ బి.ఎం., ఐఏఎస్, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్, ఎస్. సీతా లక్ష్మి, ఐఏఎస్ తోపాటు గురుకులం, ఇతర సంబంధిత శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా గురుకులం మరియు ఇతర శాఖల అధికారులతో కలిసి రాష్ట్రంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, గిరిజన సంక్షేమ పథకాల అమలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై కమిటీ సభ్యులు సమగ్రంగా చర్చించారు.గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్ బి.ఎం., ఐఏఎస్ గారు షెడ్యూల్డ్ ట్రైబ్స్ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎస్‌టీఎస్‌డీఏఫ్) కింద కేటాయించిన నిధులతో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో గిరిజనులకు అమలవుతున్న రిజర్వేషన్ తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిటీ సభ్యులకు వివరించారు.

గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడం, అర్హులైన గిరిజనులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం, గిరిజన ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించడం వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా సమీక్షించారు.అనంతరం గిరిజనుల సంక్షేమం,అభివృద్ధికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని పాయం వెంకటేశ్వర్లు కు వినతి పత్రాన్ని అందజేశారు.





## ప్రజల మధ్యే.. అలుపెరగని తిరుపతిరెడ్డి..

- **ప్రజాసేవ కు విరామం లేదు.. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండ.. కార్యకర్తలకు భరోసా..**
- **గ్రామగ్రామాన పర్యటన.. ప్రజలే ప్రథమం.. సేవే లక్ష్యం.**
- **అలుపెరగని పర్యటనలు.. ప్రజలతో మమేకం..**

**మెదక్ సెప్టెంబర్ 26 (డి డి 9వార్త )**

పండుగ వేళల్లో ప్రజలతో మమేకమవుతూ.. కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో గ్రామగ్రామాన తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు మెదక్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని పలు మండలాలు, గ్రామాల్లో తిరుపతి రెడ్డి పర్యటించారు. గణేష్ మండపాలను సందర్శించి గణనాథులను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు పలు ప్రాంతాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలను కలుసుకుని వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

**ఒక్కరోజే 10 నుంచి 12 ప్రాంతాల్లో పర్యటన**

ఒక్కరోజులోనే సుమారు 10 నుంచి 12 ప్రాంతాల్లో పర్యటించిన తిరుపతిరెడ్డి.. ఎక్కడికి వెళ్లినా స్థానికులతో ఆప్యాయంగా మాట్లాడారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ తీరును మండలి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజల నుంచి నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని భరోసా కల్పించారు.

**కార్యకర్తల కుటుంబాలకు అండ**

పర్యటనలో భాగంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను తిరుపతిరెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబం తన కుటుంబమేనని పేర్కొన్నారు.

**బాధిత కుటుంబాలకు పరామర్శ..**
**ఆర్థిక సాయం**

నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించిన తిరుపతిరెడ్డి.. వారి పరిస్థితులను తెలుసుకున్నారు. అవసరమైన వారికి తనవంతు ఆర్థిక సహాయం అందించారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించవచ్చని చెప్పారు.

**'పదవి ఉన్నా.. లేకున్నా ప్రజల మధ్యనే'**

ప్రజలకు సేవ చేయడానికి పదవి అవసరం లేదని తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామి కావాలన్నదే తన ఉద్దేశమన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజలతో నేరుగా మమేకం కావడమే తన లక్ష్యమని తెలిపారు.

**ప్రజల యోగక్షేమాలే లక్ష్యంగా..**

ఉదయం నుంచి రాత్రి వరకు వరుస కార్యక్రమాలతో బిజీగా ఉన్నప్పటికీ ప్రజలను కలిసేందుకు సమయం కేటాయిస్తున్నారు. పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు కార్యకర్తల కుటుంబాల పరామర్శ, బాధితులకు సహాయం వంటి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. దీంతో గ్రామాల్లో ఆయన పర్యటనలు చర్చనీయాంశంగా మారుతున్నాయి.



**మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే: తిరుపతిరెడ్డి**

ఈ సందర్భంగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని అన్నారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబీమా, రైతుబంధు, మిషన్ భగీరథ వంటి పథకాలను అమలు చేశామని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన విమర్శించారు. మరో మూడేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు గతంలో అందించిన సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని తెలిపారు.ప్రజలతోనే.. ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని తిరుపతిరెడ్డి స్పష్టం చేశారు.

# అభివృద్ధి చేయలేకే రేగా పర్యటనపై కాంగ్రెస్ విమర్శలు

- **గుండాల మండలంలో మూడేళ్లలో కాంగ్రెస్ చేసిందేమీ లేదని బీఆర్ఎస్ నేతల ఆరోపణ**

**గుండాల, సెప్టెంబర్ 26 (డిడి9వార్త):**

అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో విఫలమవుతున్న కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష నేత రేగా కాంతారావు పర్యటనలను విమర్శించడం సరికాదని గుండాల మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు తెల్లం భాస్కర్, పార్టీ నాయకుడు గడ్డం వీరన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 30 నెలలు గడిచినా గుండాల మండలానికి చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదని వారు ఆరోపించారు. రేగా కాంతారావు హయాంలో మండలంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన, పూర్తయిన పనులను ప్రస్తుత ప్రభుత్వం తమ అభివృద్ధిగా చెప్పుకోవడం సరికాదని విమర్శించారు.
రైతులకు విద్యుత్, రుణమాఫీ, రైతుబంధు వంటి అంశాల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. మహిళలకు కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, గతంలో ఉన్న పథకాల అమలుపై కూడా వివరణ ఇవ్వాలని ప్రశ్నించారు.
గుండాల మండలంలోని పలు రహదారులు, వాగులపై వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, పనులు పూర్తి చేయించిన ఘనత రేగా కాంతారావుకు దక్కుతుందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకుల పర్యటనలను విమర్శించే ముందు అధికార పార్టీ నాయకులు తమ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించాలని సూచించారు.
ఇప్పటికైనా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల నాయకులు గుండాల



మండల అభివృద్ధిపై దృష్టి సారించాలని వారు కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీల అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నాయకుల పర్యటనలపై విమర్శలు చేయడం కంటే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.
రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.
ఈ సమావేశంలో పార్టీ అధికార ప్రతినిధి టి.రాము, నిట్ట రాములు, తాటి కృష్ణ, జాడి ప్రభాకర్, కుంజ సుధాకర్, బొమ్మెర్ల శ్రీను, జిమ్మిడి సాంబయ్య, గొల్లపల్లి రమేష్, బొమ్మెర్ల పద్మారావు, బొమ్మెర్ల రవి, గూగుల్లోతు ఈరు, వాగాబోయిన బాటయ్య, ఈసం సుధాకర్, ధనసరి భాస్కర్, గంగాధరి ప్రమోద్, మొక్క ప్రశాంత్, సల్లూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జెండా జాతరకు తరలిన భక్తులు

- **ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ధన్‌పాల్**

**నిజామాబాద్, సెప్టెంబర్ 26 (డీడీ 9 వార్త):**

నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో శనివారం నిర్వహించిన జెండా జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. జాతరలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొని జెండా బాలాజీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందూరులో జెండా జాతర ఉత్సవాలను ఏళ్లుగా సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. భాద్రపద మాసంలో వినాయక చవితికి ముందు జెండా జాతర ప్రారంభమవుతుందని తెలిపారు. జెండా బాలాజీ ఆలయం నుంచి ప్రారంభమయ్యే శోభాయాత్ర పులాంగ్ వరకు కొనసాగుతుందని, అక్కడ వారం రోజులపాటు జాతర ఉత్సవాలు నిర్వహిస్తారని చెప్పారు.
జెండా జాతరలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి ఒక్కరూ జెండా బాలాజీని దర్శించుకుని వేంకటేశ్వర స్వామి వారి కృపాకటాక్షాలు పొందాలని కోరారు. జాతర సందర్భంగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, పసునూరి రాము, మల్కాయి మహేందర్, ప్రసూన శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బీసీలు హక్కుల సాధనకు కృషి చేయాలి

- **బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్**

**నిజామాబాద్ , సెప్టెంబర్ 26 (డీడీ 9 వార్త):**

సాయుధ పోరాట యోధురాలు, తెలంగాణ ధీర వనిత చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా వినాయక్‌నగర్‌లోని హనుమాన్ జంక్షన్ వద్ద మహనీయుల పార్కులో ఉన్న ఆమె విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ జీవితం బీసీలకు స్ఫూర్తిదాయకమన్నారు. తన నాలుగు ఎకరాల భూమిని కాపాడుకోవడంతో పాటు భూమి కోసం సాగిన పోరాటంలో వేలాది మంది ప్రజలకు అండగా నిలిచిన ధీశాలి ఐలమ్మ అని కొనియాడారు. దేశ్‌ముఖ్‌లు, రజాకార్లకు వ్యతిరేకంగా ఆమె ప్రదర్శించిన ధైర్యం, తెగువను నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చివరి వరకు పోరాడారని పేర్కొంటూ, ఆమె ఆశయాలను కొనసాగించేందుకు బీసీలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆకుల ప్రసాద్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, కరిపె రవీందర్, అపర్ణ, చంద్రకాంత్, సాయి బసవ, బాలయ్య, శ్రీనివాస్, గంగాధర్, సురేందర్, అనిల్ సత్యనారాయణ, అంకంరావు తదితరులు పాల్గొన్నారు.



# సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా రాచర్ల నారాయణ్‌కు కీలక బాధ్యతలు

**డిడి9 వార్త గుడిహత్నూర్:**

కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా చేపట్టిన సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా రాచర్ల నారాయణ్‌ను సీనియర్ నాయకురాలిగా నియమించారు. ఏఐసీసీ అధ్యక్షుడు, టీపీసీసీ అధ్యక్షుల సూచనలు, మార్గదర్శకాల మేరకు డీసీసీ అధ్యక్షుడి ఆమోదంతో పాటు మండల కమిటీతో సంప్రదించి ఈ నియామకం చేపట్టారు.
పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం, గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తరించడం, ప్రజలకు పార్టీ మరింత చేరువయ్యేలా కృషి చేయడం వంటి లక్ష్యాలతో ఈ నియామకం చేపట్టినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. సీనియర్ నాయకురాలిగా రాచర్ల నారాయణ్‌కు బాధ్యతలు అప్పగించడంతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. పార్టీ అధిష్ఠానం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ అభి



వృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ నాయకులు ఆకాంక్షించారు. సంఘటన్ సృజన్ అభియాన్ ద్వారా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# సోనాలలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం

**ఆదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: సెప్టెంబర్ 26: (డిడి 9 వార్త న్యూస్):**

సోనాల మండలంలోని శ్రీరామాలయంలోని 145 వ వారం హనుమాన్ చాలీసా లోని భాగంగా అడిగిన ప్రశ్నలకి సమాధానాలు రాసుకొని వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు హిందూ జాగరణ మండలి వారి ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని విజయవంతం చేశారు



# గణేష్ లడ్డూ లక్కీ డ్రా లో కోల సహశ్రీతకు లడ్డూ

**డిడి 9 వార్త గుడిహత్నూర్ :**

మండలంలోని తోషం గ్రామంలో మహ గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ లడ్డూ లక్కీ డ్రాలో కోల సహశ్రీత తండ్రి నాగేష్ కి దక్కింది . గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహ గణేష్ మండలి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి లడ్డూ ప్రసాదానికి లక్కీ డ్రా నిర్వహించారు.
ఈ లక్కీ డ్రా లో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు . గణేష్ లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడం శుభప్రదంగా భక్తులు భావిస్తారు . ఈ కార్యక్రమం భక్తుల సందడి మధ్య ఉత్సాహంగా సాగింది. లక్కీ డ్రాలో పాల్గొన్న భక్తులు గణనాథుడి ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో రాచర్ల శివసాయి కానయి నవీన్ సెడ్మకి భీంరావ్ అవుల రమేష్ అలీం ఖాన్ గణేష్ రాథోడ్



చలకల రామన్న సామల జగదీష్ మేస్రం నారాయణ భగవాన్‌ండ్లు అప్కం స్వామి గ్రామస్తులు పాల్గొన్నారు

# హక్కుల సాధనకై పోరుబాటలో బ్యాంకు ఉద్యోగులు

- **28, 29, 30 తేదీల్లో దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలు బంద్**
- **5 రోజుల బ్యాంకింగ్ అమలు చేయాలని యూనియన్ల డిమాండ్**

**నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 26(డీడీ9 వార్త ) :**

వారానికి ఐదు రోజుల బ్యాంకింగ్‌ను వెంటనే అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 28, 29, 30 తేదీల్లో దేశవ్యాప్తంగా మూడు రోజుల పాటు బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు దిగుతున్నారని ఎస్‌బీఐఓఏ హైదరాబాద్ సర్కిల్ (నిజామాబాద్) డీజీఎస్ కొలుగూరి రాజు, స్టాఫ్ యూనియన్ డీజీఎస్ ఎం.వి. రమేష్ లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐబీఏతో జరిగిన 12వ బైపార్టైట్ సెటిల్‌మెంట్‌లోనే ఐదు రోజుల బ్యాంకింగ్‌పై అంగీకారం కుదిరినా, ప్రభుత్వం దాని అమలును పెండింగ్‌లో పెట్టడం సరికాదన్నారు. ఉద్యోగుల మధ్య వ్యత్యాసాలు చూపే 'ప్రోఫిట్ లింక్డ్ ఇన్సెంటివ్' విధానాన్ని రద్దు చేయాలని లేదా అందరికీ సమానంగా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు పాత పెన్షన్ పునరుద్ధరణ, పెన్షన్ అప్‌గ్రేడేషన్ వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. డీమానిటైజేషన్, కోవిడ్ కష్టకాలంతో పాటు నిత్యం రాత్రి వేళల వరకు విరామం లేకుండా సేవలందిస్తున్న బ్యాంకు ఉద్యోగుల సమస్యలను గుర్తించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పిఎంజెడివై, ముద్రా, పిఎంఎస్బివై వంటి అనేక కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయని గుర్తుచేశారు. ఈ మూడు రోజుల సమ్మె తర్వాత కూడా సమస్యలు పరిష్కారం కాకపోతే అక్టోబరు 26 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని, తమ న్యాయమైన డిమాండ్లకు ప్రజలు, వినియోగదారులు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.

# ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు నేటి తరాలకు కూడా ఆదర్శప్రాయం

- **చాకలి ఐలమ్మ రైతాంగ పోరాట మాతృమూర్తి**
- **భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**

**శాయంపేట,సెప్టెంబర్26, డి డి 9వార్త**

చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు నేటి తరాలకు కూడా ఆదర్శప్రాయమని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిజాం నవాబు పాలనలో తెలంగాణ రైతులు ఎదుర్కొన్న దోపిడీ,దొరల దౌర్జన్యాలు,బహుజనులు ఎదుర్కొన్న వివక్ష, మహిళలు అనుభవించిన అన్యాయాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన చైతన్య జ్యోతి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ పోరాటం కేవలం భూమి కోసం మాత్రమే కాదని, ఆత్మగౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం సాగిన మహోన్నత ఉద్యమమని పేర్కొన్నారు.తాము సాగు చేస్తున్న భూమిపై హక్కు సాధించాలనే సంకల్పంతో పేదలు, రైతులు, కూలీలు సంఘటితమై పోరాడిన చారిత్రక సందర్భంలో చాకలి ఐలమ్మ ముందుండి నాయకత్వం వహించి విజయాన్ని సాధించిందని అన్నారు. ఆమె చూపిన ధైర్యసాహసాలు నేటి తరాలకు కూడా ఆదర్శప్రాయమని, సామాజిక న్యాయం, భూ హక్కులు, సమాన అవకాశాల కోసం పోరాడే ప్రతి ఒక్కరికీ ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని తెలిపారు. తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ పాత్ర చిరస్మరణీయమని,ఆమె జయంతిని నిర్వహించడం ద్వారా రైతాంగ పోరాట స్ఫూర్తిని,మహిళా నాయకత్వాన్ని, అణగారిన వర్గాల హక్కుల సాధన గాథలను కొత్త తరాలకు పరిచయం చేస్తున్నామని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ జయంతి తెలంగాణ ప్రజలకు సామాజిక సమానత్వం, హక్కుల సాధన,మహిళా సాధికారత అనే త్రివేణి సంగమాన్ని గుర్తు చేసే ప్రేరణాత్మక దినోత్సవమని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,మహిళలు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శాయంపేట లో వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి

- **ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం..**
- **అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ పోరాటం చిరస్మరణీయం**

**శాయంపేట,సెప్టెంబర్ 26, డి డి 9వార్త**

శాయంపేట మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి,టీఆర్ఎస్ పార్టీ నాయకులు వైనాల రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు ,ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. సమాజంలో వివక్ష,అణచివేతకు వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమానత్వం,సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని,సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శాయంపేట ఉపసర్పంచ్,మారపల్లి మోహన్,మైలారం మాజీ ఎంపీటీసీ గడిపె విజయ్‌కుమార్,కొమ్ముల సంతోష్‌తో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,స్థానిక ప్రజలు పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.



# వృద్ధుల ఆశీస్సుల మధ్య మేఘన పుట్టినరోజు వేడుకలు.

- **వృద్ధాశ్రమంలో వేడుకలు నిర్వహించి బట్టలు పంపిణీ చేసిన కుటుంబ సభ్యులు.**

**డిడి9వార్త / రామగుండం సెప్టెంబర్ 27:**

పుట్టినరోజు వేడుకలను ఆర్భాటాలకు దూరంగా మానవీయతకు ప్రతీకగా నిర్వహించారు ఉప్పుల కుటుంబ సభ్యులు. స్థానిక వీర్లపల్లి ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో ఉప్పుల మేఘన పుట్టినరోజు వేడుకలు శనివారం వృద్ధుల మధ్య ఆప్యాయంగా జరిగాయి.ఈ సందర్భంగా మేఘన తల్లిదండ్రులు ఉప్పుల మహేష్, ఉప్పుల నాగమణి, అన్నయ్య ఉప్పుల మనోజ్ పాల్గొని వృద్ధులతో కొంతసేపు ఆత్మీయంగా గడిపారు. పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు. మహిళా వృద్ధులకు చీరలు అందించి వారి పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు.సాధారణంగా పుట్టినరోజు అంటే కేక్ కటింగ్, స్నేహితులతో వేడుకలు, ఖర్చులతో కూడిన కార్యక్రమాలకే పరిమితమవుతుంటాయి. అయితే మేఘన కుటుంబ సభ్యులు మాత్రం తమ ఆనందాన్ని వృద్ధులతో పంచుకోవాలని నిర్ణయించుకుని, వారి అవసరాలకు ఉపయోగపడే విధంగా వస్త్రాలను అందించడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడిన కుటుంబ సభ్యులు వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తమ పుట్టినరోజు వేడుకల్లో వృద్ధుల ఆశీస్సులు పొందడం ద్వారా ఆనందాన్ని పంచుకోవడమే కాకుండా, సమాజంలో మానవీయ విలువలు, సేవాభావం పెంపొందించాల్సిన అవసరాన్ని చాటిచెప్పారు.వృద్ధాశ్రమంలో ఉన్న పెద్దల ముఖాల్లో చిరునవ్వులు కనిపించేలా చేసిన ఈ కార్యక్రమం “మన ఆనందంలో కొంత భాగం ఇతరులతో పంచుకుంటేనే ఆ ఆనందానికి నిజమైన అర్థం” అనే సందేశాన్ని అందించింది.మేఘన పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాన్ని వృద్ధాశ్రమ నిర్వాహకులు అభినందించారు. వృద్ధుల ఆశీస్సులతో మేఘనకు మంచి ఆరోగ్యం, సంతోషం, భవిష్యత్తులో మరిన్ని విజయాలు కలగాలని ఆకాంక్షించారు.



# ప్రథమ్ ఫౌండేషన్ ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

- **వెర్టీస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సహకారంతో ప్రథమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ..**
- **సోనాల ఎంపీడీవో రత్నాకర్ రావు**

**అదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: సెప్టెంబర్ 26: (డిడి 9 వార్త న్యూస్):**
మండల మండల కేంద్రంలోని ప్రథమ్ ఫౌండేషన్ ఉచిత శిక్షణ శిబిరం కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో సోనాల మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) రత్నాకర్ రావు మాట్లాడుతూ ప్రథమ్ ఫౌండేషన్ సహకారంతో మండలంలో ఉన్నటువంటి యువకులు ఉచిత శిక్షణను సద్వినియోగ పరుచుకోవాలి అన్నారు. 45 రోజులపాటు నిర్మల్ పట్టణంలో హోటల్ మేనేజ్మెంట్ కోర్సులో భాగంగా నైపుణ్యం కలిగిన యువతకు ఉచిత భోజనం, యూనిఫామ్, షూస్, హోటల్ మేనేజ్మెంట్ కు కావలసిన అన్ని సౌకర్యాలు వెర్టిస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సహకారంతో ప్రథమ్ ఫౌండేషన్ వారు శిక్షణ 45 రోజుల్లో పూర్తి చేసి సర్టిఫికెట్ల సైతం అందించనున్నారు. అదిలాబాద్ జిల్లా కమ్యూనిటీ మొబిలైజర్ పసుల .రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్నటువంటి నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ పసుల రమేష్ 6303603145, తారక్ 9959865645 ఉచిత శిక్షణను సద్వినియోగపర్చుకోవాలన్నారు.. కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ శ్యామ్, సోనాల గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, నాయకులు సుధీర్ రెడ్డి, భీంరావు పాటిల్, వార్డ్ సభ్యులు పంచాక్షరి, బిల్ కలెక్టర్ అజార్, పాల్గొన్నారు.



# ఈ నెల 30లోగా 'డబుల్' ఇళ్ల కేటాయింపు పూర్తి చేయాలి

- **కలెక్టర్ భవేష్ మిశ్రా**

**నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 26(డీడీ9 వార్త ) :**
అర్హులైన పేదల ఇళ్ల కల నెరవేర్చేందుకు రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపు ప్రక్రియను ఈ నెల 30వ తేదీలోగా పూర్తి చేయాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ నగరంతో పాటు ఆర్మూర్, బోధన్, రుద్రూర్, మోర్తాడ్, బాల్కొండ ప్రాంతాల్లో నిర్మాణాలు పూర్తయిన ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా అందించాలని ఆదేశించారు. లబ్ధిదారుల జాబితాను నిశితంగా సమగ్ర పరిశీలన జరపాలని, అనర్హులు ఉంటే గల కారణాలను స్పష్టంగా పేర్కొంటూ జాబితా నుంచి తొలగించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల కేటగిరీల వారీగా రిజర్వేషన్లు తు.చ తప్పకుండా పాటించాలని, డ్రా పద్ధతిలోనే ఇళ్ల కేటాయింపులు జరపాలని స్పష్టం చేశారు. ఏమైనా క్షేత్రస్థాయి సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని, ఈ నెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాల్సిందేనని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, హౌసింగ్ ఇంఛార్జ్ పీడీ గీత, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, హౌసింగ్ ఏఈ నివర్తి తదితరులు పాల్గొన్నారు.



# రైతులు సాంకేతిక పద్ధతులను పాటించాలి...

- **ఆరుతడి పంటల పై రైతులు దృష్టి సారించాలి...**
- **మంత్రి, మెదక్ ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి....**

**మెదక్ సెప్టెంబర్ 26 (డీడీ9 వార్త)**
శనివారం మెదక్ పట్టణంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, నూతన సాగు పద్ధతులు, అధిక దిగుబడులు సాధించే విధానాలపై అవగాహన కల్పించేందుకు కిసాన్ మేళాను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి వివేక్ వెంకటస్వామి, మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రైతులకు నాణ్యమైన విత్తనాల ఎంపిక, సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ, నీటి పొదుపు పద్ధతులు, యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం, పంటల వైవిధ్యీకరణ తదితర అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడంతో పాటు, పండించిన పంటలకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, ప్రభుత్వం రైతాంగానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. రైతులు ఆధునిక సాంకేతిక విధానాలను వ్యవసాయంలో అవలంబించాలని, తద్వారా అధిక లాభాలు పొందవచ్చు అని తెలిపారు. కిసాన్ మేళాలో వివిధ వ్యవసాయ అనుబంధ శాఖలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, వ్యవసాయ యాంత్రీకరణ సంస్థలు, విత్తన/ఎరువుల సంస్థల ప్రతినిధులు పాల్గొని రైతులకు అవసరమైన సమాచారం అందించారు.
ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని పరిశీలించి తగిన పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, మున్సిపల్ చైర్పర్సన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, ఏడి శ్రీధర్ రాజశేఖర్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్, శాస్త్రవేత్తలు సతీష్, సాంబాజి దత్తాత్రేయ నాల్కర్, ప్రొఫెసర్ నిర్మల, రాఘవేంద్ర, ఆదిత్య లు పాల్గొన్నారు.







# సాలూరలో వైభవోపేతంగా వినాయక శోభాయాత్ర

- **పోటాపోటీగా లడ్డూ, మణిహారం వేలం**
- **భక్తుల ఆటపాటల కోలాహలం**
- **గంగమ్మ ఒడికి లంబోదరుడు**

**బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 26(డీడీ9 వార్త ) :**
సాలూర మండల కేంద్రంలో 12 రోజుల పాటు భక్తుల పూజలందుకున్న గణనాథులు శుక్రవారం గంగమ్మ ఒడికి చేరాయి. భక్తుల భజనలు, ఆధ్యాత్మిక కీర్తనల నడుమ వినాయక శోభాయాత్ర వైభవంగా సాగింది. ఉదయం మండపాల వద్ద ప్రత్యేక పూజల అనంతరం అలంకరించిన వాహనాల్లో విగ్రహాలను ఊరేగించారు. రాత్రి బతుకమ్మ చెరువులో ప్రతిమలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా వివిధ మండపాల వద్ద లడ్డూ, మణిహారం వేలం పాటలకు భక్తులు తీవ్రంగా పోటీపడ్డారు. సోమేశ్వర్ సార్వజనిక్ గణేష్ మండపం వద్ద బిల్లా అభినయ్ లడ్డూను 55 వేల 555లకు, ఇల్తెపు రమేష్ మణిహారాన్ని 25వేలకు పాడుకున్నారు. హనుమాన్ సార్వజనిక్ మండపంలో మైదపు గంగులు 35వేలకు లడ్డూను, ఇల్తెపు రమేష్ 31వేలకు మణిహారాన్ని దక్కించుకున్నారు. బ్యాంక్ కాలనీ విగ్నేశ్వర గణేష్ మండపం వద్ద మణిహారాన్ని ఇల్తెపు రమేష్ 35వేలకు సొంతం చేసుకున్నారు. తెనుగు గల్లీ శ్రీ శివసాయి మండపంలో లడ్డూను సంగేపు శంకర్ 27 వేల 500లకు, మణిహారాన్ని దర్శే పల్లవి 31వేల 500లకు పాడుకున్నారు. లింగాయత్ గల్లీ శ్రీ శివసాయి మండపంలో వడ్ల భానురాజ్ 27వేలకు లడ్డూను, ఒల్లంకే రాహుల్ 22వేల 500లకు మణిహారాన్ని పొందారు. శ్రీవిద్య గణేష్ మండపం వద్ద పార్వతి శ్రీనివాస్ లడ్డూను 25వేల 051లకు, మూఢ కళావతి మణిహారాన్ని 17వేల 551లకు దక్కించుకున్నారు. త్రిలోక గణేష్ మండపంలో లడ్డూను దాసరి రాజు 18వేల 500లకు, మణిహారాన్ని తక్కిల్లా పెద్ద సాయిలు 21వేల 500లకు సొంతం చేసుకున్నారు. మార్కండేయ గణేష్ మండపంలో గోనే విక్రమ్ లడ్డూను 19వేలకు, లోలెవర్ ఆనంద్ మణిహారాన్ని 16వేల 00లకు దక్కించుకున్నారు. కటికే గల్లీ శ్రీ విగ్నేశ్వర మండపంలో కటికే రాజేష్ 15వేల 555లకు లడ్డూను, కాసారెల్లి పెద్ద నర్సింలు 16వేల 500లకు మణిహారాన్ని వేలంలో పాడుకున్నారు. ద్వారకా గణేష్ మండపం వద్ద గౌర్ల సాయి కుమార్ లడ్డూను 12వేలకు, గౌర్ల పెద్ద సాయిలు మణిహారాన్ని 15వేల 500లకు సొంతం చేసుకున్నారు. శ్రీ ఏక చక్రేశ్వర మండపంలో గైని రామ లడ్డూను 15వేలకు, మణిహారాన్ని 10వేలకు పాడుకోగా, శ్రీ శివపుత్ర మండపంలో భాస్కర్ పటేల్ లడ్డూను 15వేలకు, జున్నే రమేష్ మణిహారాన్ని 15వేలకు దక్కించుకున్నారు. శ్రీ చంద్ర గణేష్ మండపంలో లడ్డూను ఉస్కె సంతోష్ 20వేలకు, మణిహారాన్ని గాండ్ల శేఖర్ 14వేలకు వేలంలో పొందగా, శ్రీ బసవేశ్వర గణేష్ మండపంలో తల్ని నాగూరావు లడ్డూను 13వేలకు, మణిహారాన్ని 12వేలకు దక్కించుకున్నారు. లిటిల్ స్టార్ గణేష్ మండపంలో లడ్లను నరెడ్ల శివ కుమార్ 25 వేలు, మేత్రి లింబయ్య 17 వేలు, మణిహారం మదిలే వీరేష్ 13వేల500 సొంతం చేసుకున్నారు. విగ్నేశ్వరుని నిమజ్జన వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా కృషి చేసిన గ్రామ ప్రజలందరికి సర్పంచ్ సోక్కం లావణ్య రవి కృతజ్ఞతలు తెలిపారు.









# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అమరం

- **సాలూరలో 131వ జయంతి వేడుకలు**

**బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 26(డీడీ9 వార్త ) :**
తెలంగాణ సాయుధ పోరాట ధీర వనిత, వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు సాలూర మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామా సర్పంచ్ సోక్కం లావణ్య, మహిళలు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ మాట్లాడుతూ... నైజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల అక్రమాలకు ఎదురొడ్డి నిలిచిన ధీరత్వం ఐలమ్మదని కొనియాడారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, హక్కుల కోసం ఐలమ్మ చూపిన మార్గంలో పయనించాలని కోరారు. ఈ సందర్భంగా రజక సంఘం సభ్యులు సర్పంచ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సోక్కం రవి, అల్లే రమేష్, ఇల్తెపు శంకర్, రాకిన్ రమేష్, శివకాంత్, కండెల సంజీవ్ కుమార్, ఆ సంఘం సభ్యులు సంతోష్, లక్ష్మణ్, నర్సింలు, సురేందర్, బాలు, దత్తు, గంగాధర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం : మిద్దె నరేందర్

**బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 26(డీడీ9 వార్త ) :**
ఎడపల్లి మండలం జానకంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ శనివారం నిర్వహించారు. సొసైటీ చైర్మన్ మిద్దె నరేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం వార్షిక ఆదాయ వ్యయాలు, లాభనష్టాల వివరాలను కార్యదర్శి ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదం తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని యూరియా యాప్‌ను పూర్తిగా ఎత్తివేయాలని, మిగిలిపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే రుణమాఫీ పూర్తి చేయాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ధాన్యం నిల్వల కోసం నూతన గోడౌన్ నిర్మాణం కొరకు ఎమ్మెల్యేను కలిసి నిధులు కోరాలని, ప్రతీ ఒక్క రైతు ఎఫ్‌పీఓలో మెంబర్‌షిప్ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్. అనురాధ రాధాకిషన్ గౌడ్, ఉప సర్పంచ్ నీలం కృష్ణ, వైస్ చైర్మన్, ఏఈఓ శ్రీహరి, డైరెక్టర్లు, మాజీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.






# పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

**బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 26(డీడీ9 వార్త ) :**
బోధన్ పట్టణ పరిధిలోని శక్కర్ నగర్ సెక్టార్ స్థాయిలో 9వ పోషణ మాసం అవగాహన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోధన్ సీడీపీఓ నందిని హాజరై మాట్లాడారు. హమారీ అంగన్వాడీ - హమారీ జిమ్మేదారీ అనే అంశంపై స్పందిస్తూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న వివిధ సేవల గురించి వివరించారు. గర్భిణులు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు, చిన్నారులకు పోషకాహారం అందించడం, ఆకుకూరల వినియోగం ప్రాధాన్యతను తెలిపారు. పోషకాహార లోపం కారణంగా ఎదురయ్యే రక్తహీనత, తక్కువ బరువు వంటి ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా ఈసీసీఈ డే నిర్వహించడంతో పాటు తల్లులకు పోషకాహార అంశంపై క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిప్యూటీ డీఎంహెచ్ఓ విద్యా, అర్బన్ మెడికల్ ఆఫీసర్ సమత, 23వ వార్డు కౌన్సిలర్ సహన సుల్తానా, సెక్టార్ సూపర్‌వైజర్ ఆసియా బేగం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోపి లక్ష్మి, జెండర్ స్పెషలిస్ట్ సౌమ్య, పీహెచ్ఎన్ నిర్మల, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

**బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 26(డీడీ9 వార్త ) :**
బోధన్‌లోని రాకాసిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం భారత రాజ్యాంగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అడ్లూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి లోయోలా అకాడమీ ప్రిన్సిపాల్ దేవొల్ల శంకర్ ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందించిందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే తమ హక్కులు, విధులను తెలుసుకోవాలని, యువతలో రాజ్యాంగ అవగాహన ద్వారానే బాధ్యతాయుతమైన పౌర సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి రాజ్యాంగ ప్రతులను అందజేశారు. అనంతరం అడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ..విద్యార్థులకు రాజ్యాంగ విలువలపై చైతన్యం తెచ్చేందుకే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ శంకర్, సంగం, గంగాధర్ గౌడ్, గంధం రాజేష్, పెర్కా వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సవాళ్లతో సాగే బాబీ తబాహీ



'నా హృదయం చలించినప్పుడు, చాలా గందరగోళంగా ఉంది. మా వదిన వల్ల నష్టం జరుగుతోంది. నా ఇంటి సంతోషమంతా పోతుంది" అంటూ తన వదిన వల్ల ఇంటికి ముప్పు ఉందని ఓ పాట రూపంలో పాడుకుంటున్నాడో వ్యక్తి. యామీ గౌతమ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'నయీ నవేలి'. బాలాజీ మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆనంద్ ఎల్.రాయ్, హిమాన్షు శర్మ నిర్మిస్తున్నారు. అద్దినాథ్ కొఠారే, మిటా వశిష్ఠ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం అక్టోబరు 16న థియేటర్లలో విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఈ సినిమా నుంచి 'బాబీ తబాహీ' అనే గీతాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. వదినా, మరిది... ఒకరిపై ఒకరు సవాళ్లు విసురుకుంటూ స్టెప్పులేసిన ఈ గీతం ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. ఈ పాటకు జీవీ ప్రకాశ్‌కుమార్ స్వరాలు సమకూర్చగా, నీతి మోహన్ ఆలపించారు.

# సక్సెస్ తప్పకుండా వస్తుంది..

త్వరలో 'సిగ్మా' చిత్రంతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధం అవుతున్నది హీరోయిన్ ఫరియా అబ్దుల్లా. సందీప్ కిషన్ హీరోగా, జాసన్ సంజయ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ అక్టోబర్ 2న రిలీజ్ కాబోతున్నది. ఈ క్రమంలోనే తాజాగా ఇంటర్వ్యూలో పాల్గొన్న ఫరియా.. సినిమా విశేషాలు పంచుకుంది. "సిగ్మా' లోకల్ నేటివిటీతో తెరకెక్కిన రూటెడ్ హైస్ట్ అడ్వెంచర్ కమర్షియల్ ఫిల్మ్. హైస్ట్‌తో పాటు ఎమోషన్స్, పాప్‌కార్న్ కమర్షియల్ ఎలిమెంట్స్ కూడా ఉంటాయి. ఇది ఫారిన్ కాన్సెప్ట్‌లా కాకుండా మన ఇండియన్ డైనమిక్స్‌లో రూట్ అయిన కథ. ఏదో మన ఫ్రెండ్స్ మధ్య జరిగినట్లే చాలా నేచురల్‌గా అనిపిస్తుంది. ర్యాప్, 'అయ్యయ్యో పగ్లాడి', 'సిగ్మా స్టైల్' పాటలు సినిమాకు అడ్వాంటేజ్ కాగా, తమన్ బీజీఎం నెక్స్ట్ లెవల్‌లో ఉంటుంది. అంతే కాదు సినిమా హిట్ అయితే 'సిగ్మా 2' వచ్చే అవకాశం ఉంది. సక్సెస్ తప్పకుండా వస్తుందనే నమ్మకం ఉంది. ఒకవేళ సక్సెస్ కాకపోయిన 'ఎందుకు రాలేదు?' అంటూ ఆలోచిస్తూ లూప్‌లో పడటం ఇష్టం లేదు' అని తెలిపారు. అలాగే డైరెక్టర్ గురించి మాట్లాడుతూ.. షూటింగ్ సమయంలో తలపతి విజయ్ సెట్‌కు రాలేదని, కనీసం కాల్ కూడా చేయలేదని.. తన తండ్రి ఇన్‌ఫ్లుయెన్స్ లేకుండా జాసన్ ఈ సినిమాను తన సొంత ప్రతిభతో నిలబెట్టాలనుకున్నారని చెప్పారు. కేవలం 24 ఏళ్ల వయసులోనే పెద్ద సెట్‌ను ఎంతో కూల్‌గా హ్యాండిల్ చేయడం ఇన్‌స్పైరింగ్ అన్నారు.





# 'బత్తా'ని ఏమీ చేయలేరు

"బత్తా ముందు నిలబడటానికి శత్రువుకు అవకాశం లేదు.. ఇది బత్తావతారం..!" అంటూ 'బత్తా' సినిమా ప్రపంచాన్ని పరిచయం చేసింది చిత్రబృందం. హీరో విజయ్ సేతుపతి, లిజోమోల్ జోస్ ప్రధాన పాత్రల్లో రూపొందిన చిత్రమిది. బాలాజీ తరణీతరణ్ దర్శకత్వం వహించారు. దర్శకుడు అట్లీ సమర్పణలో మురద్ ఖేతాని, ప్రియా అట్లీ, అలోక్ జైన్, అజిత్ అంధారే నిర్మించారు. ఈ చిత్రం అక్టోబరు 1న థియేటర్లలో విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో ఈ చిత్ర ట్రైలర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. "బత్తా' ప్రపంచానికి స్వాగతం" అనే వ్యాఖ్యను జోడించింది. "బత్తాని ఎవరూ ఏమీ చేయలేరు. పోలీసులు అతణ్ని పట్టుకుని జైల్లో పెట్టగానే, అతను జైలు కటకటాలన్నీ విరగ్గొట్టి మరీ బయటకు వచ్చాడు. నువ్వు ఇచ్చిన దెబ్బకు ఆ ప్రాంతమంతా భయంతో వణికిపోతోంది. ఏదో ఒకరోజు వాళ్లు ప్రతీకారం తీర్చుకోరా? నన్ను ఓడించే దమ్ము ఎవరికుంది.." లాంటి సంభాషణలతో ఆసక్తిగా సాగిందీ ట్రైలర్. ఇందులో విజయ్ సేతుపతి మాస్‌లుక్‌లో.. యాక్షన్ సన్నివేశాల్లో కనిపించిన తీరు ఆకట్టుకుంది.

# ఇదేం స్పీడు 'కాకా'.. మెగాస్టార్ సినిమా నుంచి మరో అప్డేట్..

డైరెక్టర్ బాబీ దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ హైవోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కాకా'. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను 2027 జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా అత్యంత వైభవంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సినిమా విషయంలో వేగం పెంచారు మేకర్స్. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన డబ్బింగ్ పనులు పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ విషయాన్ని చెబుతూ రిలీజ్ చేసిన వీడియో ప్రజెంట్ వైరల్ అవుతుండగా.. 'ఇదేం స్పీడు కాకా' అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు మెగా అభిమానులు. కాగా.. 'కాకా'లో మెగాస్టార్ చిరంజీవి కదిరి కాళీదాస్ పాత్రలో నటిస్తుండగా, అన్షురా రాజన్, నివేతా పేతురాజ్, సునీల్, గెటప్ శ్రీను, కన్నడ నటి రచిత రామ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ ఈ సినిమాను నిర్మిస్తుండగా, ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. సినిమా షూటింగ్ అండ్ పోస్ట్‌ప్రొడక్షన్ పనులను ఏకకాలంలో జరుపుతూ చిత్ర యూనిట్ ఫుల్ స్పీడ్‌తో దూసుకెళ్తోంది. బాక్సాఫీస్ వద్ద ఒక సరికొత్త రికార్డును సృష్టించే లక్ష్యంతో 'ది బ్లడీ బెంచ్‌మార్క్' అనే క్యాప్షన్‌తో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.



# 100 కోట్ల క్లబ్‌లోకి "ది ప్యారడైజ్".. భారీ కలెక్షన్లతో దూసుకుపోతున్న చిత్రం

నాని హీరోగా నటించిన ది ప్యారడైజ్ సినిమా రెండు రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. సినిమాపై నెగిటివ్ టాక్ వస్తున్నా, కొందరు ట్రోల్స్ చేస్తున్నా అడ్వాన్స్ బుకింగ్స్‌తో దూసుకుపోతోంది. ముఖ్యంగా నైజాంలో సినిమాకు భారీ స్పందన వస్తోంది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటిరోజే సినిమాకు ప్రపంచవ్యాప్తంగా రూ.88 కోట్లు వసూలు చేయగా నాని కెరీర్‌లోనే బిగెస్ట్ ఓపెనింగ్‌గా నిలిచింది. మొదటిరోజు ఇండియాలో రూ.34.65 కోట్ల నెట్ వసూళ్లు సాధించింది. మరోవైపు సినిమాకు మొదట కొంత నెగిటివ్ టాక్ వచ్చినప్పటికీ ప్రస్తుతం మిశ్రమ స్పందన కనిపిస్తోంది. నైజాంలో చాలా మంది సినిమా బాగుందని చెబుతున్నారు. ఫస్ట్ ఆఫ్ అద్భుతంగా ఉందని, సెకండాఫ్ ఆశించినంతగా లేదని చెబుతున్నారు. సినిమాలో కేసీఆర్, ఎన్టీరామారావులను పోలిన పాత్రల ఎంట్రీ సన్నివేశాలు హైలెట్‌గా నిలిచాయని అంటున్నారు. సినిమాకు పొలిటికల్ టచ్ ఇవ్వడం కూడా నెగిటివిటీకి దారితీసిందనే విమర్శలు వస్తున్నాయి. అయితే జనాలు మాత్రం రివ్యూలు పట్టించుకోకుండా సినిమాకు వెళుతుండటంతో హిట్ అయ్యే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక ఈ రోజు ప్యారడైజ్ సినిమా చూసేందుకు వెళుతున్నట్టు మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేయడం మరింత ఆసక్తికరంగా మారింది. సినిమాకు బజ్ వస్తున్న సమయంలో కేటీఆర్ సినిమా చూడటం ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.




# 'దృశ్యం3' వివాదం.. అలాంటి నటుల కోసం ఓ చట్టం తేవాలి

బాలీవుడ్ హిట్ ఫ్రాంచైజీ 'దృశ్యం3' (Drishyam 3) నుంచి నటుడు అక్షయ్ ఖన్నా (Akshaye Khanna) చివరి నిమిషంలో వైదొలిగిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయంపై దర్శకుడు అభిషేక్ పాఠక్ (Abhishek Pathak) తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. షూటింగ్ ప్రారంభానికి సరిగ్గా వారం రోజుల ముందు ఆయన ఈ ప్రాజెక్టు నుంచి వైదొలగడంతో.. తాము తీవ్ర ఒత్తిడికి గురయ్యామని తెలిపారు. ఇలా ఇష్టానుసారం వ్యవహరించే నటులను నియంత్రించేందుకు పరిశ్రమలో కఠిన చట్టాలు, నిబంధనలు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

''ఒకసారి అగ్రిమెంట్‌పై సంతకం చేసి, పారితోషికం తీసుకున్నాక.. ఇలా మధ్యలో వెళ్లిపోవడం సరికాదు. దీని వల్ల నిర్మాతలతో పాటు రోజుకు రూ.2 వేల నుంచి రూ.3 వేల వేతనంతో పనిచేసే ఎంతో మంది సినీ కార్మికుల జీవితాలు రోడ్డున పడతాయి. విభేదాలు ఏవైనా ఉంటే ముందే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి'' అని అభిషేక్ పేర్కొన్నారు. అక్షయ్ నిర్ణయంతో ఆగ్రహించిన నిర్మాత (అభిషేక్ తండ్రి) కుమార్ మంగత్ పాఠక్ ఇప్పటికే ఆయనకు లీగల్ నోటీసులు పంపారు.

ఇలా జరగడంతో అక్షయ్ పోషించాల్సిన ఐజీ తరుణ్ అహ్లావత్ పాత్రను పూర్తిగా మార్చేసి.. ఆ స్థానంలో మరో ప్రముఖ నటుడు జైదీప్ అహ్లావత్‌ను తీసుకున్నట్లు అభిషేక్ వెల్లడించారు. ఈ చిత్రంలో ఎస్పీ రాజ్‌వీర్ సింగ్ తోమర్‌గా జైదీప్ కనిపిస్తారని, ఆయన పాత్రను మరింత బలంగా తీర్చిదిద్దామని చెప్పారు. కాగా, అజయ్ దేవగణ్ (Ajay Devgn), శ్రియ, టబు, ఇషితా దత్తా తదితరులు నటిస్తున్న ఈ ఫ్రాంచైజీలోని మూడో (చివరి) భాగం అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది



# జైలర్... వన్ సన్ వన్ మూన్

జైలర్... వన్ సన్ వన్ మూన్‌దసరాకి 'జైలర్ 2'తో బాక్సాఫీస్ బరిలో సందడి చేయనున్నారు కథానాయకుడు రజనీకాంత్. విజయవంతమైన 'జైలర్' చిత్రానికి కొనసాగింపుగా నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన సినిమా ఇది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించారు. మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్, హృతిక్ రోషన్ తదితరులు ప్రత్యేక పాత్రలు పోషించారు. ఈ చిత్రం అక్టోబరు 15న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఈ చిత్రంలోని "వన్ సన్.. వన్ మూన్.." అంటూ సాగిన రజనీ పాత్ర పరిచయ గీతాన్ని విడుదల చేశారు. దీనికి అనిరుధ్ స్వరాలు సమకూర్చగా.. హైసెన్‌బర్గ్, భాస్కరభట్ల సాహిత్యమందించారు. అనిరుధ్, ఇన్నో గెంగా, ఎంఎస్ కృష్ణ సంయుక్తంగా ఆలపించారు. ఈ పాటలో రజనీ స్టైల్, స్వాగ్.. ఆయన చేసిన యాక్షన్ హంగామా ఆకర్షణగా నిలిచాయి.

